రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు.. కన్నది విన్నది నలుగురితో పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలకు దిక్సూచిగా మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం. వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
ప్రజల సమస్యలపై గాండీవం తెలుగు దిన పత్రిక
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది. ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
9948462690 | 7981054985

https://epaper.gandeevam.in
PRGI TGTEL/25/A0888
ప్రజల సమస్యలపై
# గాండీవం
తెలుగు దిన పత్రిక
సంపుటి:01 సంచిక :90
02 గురువారం ఏప్రిల్ 2026
పేజీలు : 12 వెల:రూ.1/




Published from: Hyderabad, Rangareddy, Medak, Karimnagar, Nizamabad, Adilabad, Khammam, Warangal, Nalgonda, Mahboobnagar.

### మంత్రి పొంగులేటి అక్రమాలపై
# హౌజ్ కమిటీ కోరాం

- సిఐడి విచారణ జరిగితే తేలేదేమీ ఉండదు
- కడియం ఏ పార్టీలో ఉన్నాడో తెలపాలన్నాం
- ఇవన్నీ అడిగితే కేసులతో వేధింపులా
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్1 గాండీవం:**

రాష్ట్రంలో జరిగే మైనింగ్ స్కామ్‌ను హరీశ్‌రావు అసెంబ్లీలో ఆధారాలతో సహా బయటపెట్టారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. మైనింగ్ స్కామ్ మీద హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశామని పేర్కొన్నారు. హౌస్ కమిటీ వేయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఏం సమస్య అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై సీఐడీ ఎంక్వైరీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని.. మంత్రి మీద సీఐడీ ఎంక్వైరీ వేస్తే న్యాయం ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. మంత్రిని సీఐడీ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంటుందా అని పాడి కౌశిక్ రెడ్డి అడిగారు. అందుకే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశామని తెలిపారు. అయితే దానం నాగేందర్; కడియం శ్రీహరితో ముఖ్యమంత్రి మాట్లాడించారని చెప్పారు. దానం నాగేందర్ నోటికొచ్చినట్లు మాట్లాడి బెదిరించారని తెలిపారు. అన్నం పెట్టిన కేసీఆర్ గురించి కడియం శ్రీహరి తప్పుగా మాట్లాడారని పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. కడియం శ్రీహరికి కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు.

మిగతా 2 లో

### అడుగంటుతున్న
# జూరాల ప్రాజెక్ట్
## ఆందోళనలో ఆయకట్టు రైతాంగం

కర్నాకటతో మాట్లాడనున్న మంత్రి ఉత్తమ్



**మహబూబ్‌నగర్,ఏప్రిల్1 గాండీవం:**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ప్రాణాధారమైన జూరాల ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో పాలమూరు రైతాంగం ఆందోళన చెందుతోంది. దీంతో సాగునీటితో పాటు, తాగునీటి కష్టాలు తప్పేలా లేవు. ఎండలు ముదురుతున్న కొద్దీ ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగుకు పడిపోవడంతో కోయిల్ సాగర్ లిఫ్ట్ మోటార్లకు నీరు అందడం లేదు.

మిగతా 2 లో



## అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

సభలో బిల్లు ప్రవేశ పెట్టిన నిత్యానంద రాయ్
చర్చలో పాల్గొన్న 11 పార్టీల ఎంపిలు
ఏకగ్రీవంగా ఆమోదించిన సభ
వైకాపా సభ్యుల వాకౌట్

**న్యూఢిల్లీ,ఏప్రిల్1 గాండీవం:**

ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం సుమారు రెండు గంటలపాటు దీనిపై చర్చ జరిగింది. తెదేపా, భాజపా, జనసేన, కాంగ్రెస్, వైకాపా, సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు

మిగతా 2 లో


# యుద్ధం ముగింపునకు సిద్ధమే
## షరతులు వర్తిస్తాయనన ఇరాన్

**టెహ్రాన్,ఏప్రిల్1 గాండీవం:**



అమెరికా- ఇజ్రాయెల్‌తో కొనసాగుతోన్న యుద్ధాన్ని ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ పేర్కొన్నారు. అయితే, తమకు కొన్ని బలమైన హామీలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

మిగతా 2 లో



## సోషల్ మీడియా వేదికగా వ్యతిరేక పోస్టులపై ఆంక్షలు

బిల్లు తీసుకు రాబోతున్న కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ,ఏప్రిల్1 గాండీవం:**

సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే.. ఇకపై చర్యలు తీసుకునేందుకు కేంద్రం సమాయత్తమవుతోంది. అలాంటి పోస్టులు పెట్టే వారికి నేరుగా కేంద్రం నోటీసులు జారీ చేయనుంది. అలాగే ఆ పోస్ట్‌ను షేర్ చేసే వారిపై సైతం కఠిన చర్యలు తీసుకునేందుకు

మిగతా 2 లో



### రేషన్ కార్డుల తొలగింపు
# దుర్మార్గపు చర్య

5లక్షలు ఇచ్చామని చెప్పి 15లక్షలు తొలగించే కుట్ర
ప్రభుత్వ తీఈరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,ఏప్రిల్1 గాండీవం:**

రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2 లో


### కొత్తగా నమోదు చేసుకున్న
# రైతులకు ఊరట
## వారికి కూడా రైతుభరోసాకు ప్రభుత్వం సానుకూలం

**హైదరాబాద్,ఏప్రిల్1 గాండీవం:**



తెలంగాణ రాష్ట్రంలోని కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులకు రేవంత్ సర్కార్ భారీ ఊరటనిచ్చింది. ఇప్పటివరకు పాత లబ్దిదారులకే పరిమితమైన రైతు భరోసా పథకాన్ని, కొత్తగా భూములు కొనుగోలు చేసి పట్టా పొందిన రైతులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మిగతా 2 లో



## ఈ వేసవిలో మండుటెండలు ఖాయం

మూడు నెలలు ఎండలు, వడగాలులు తప్పవు
భారత వాతావరణశాఖ హెచ్చరిక

**హైదరాబాద్,ఏప్రిల్1 గాండీవం:**

రాష్ట్రంలో ఈ వేసవి సీజన్ మొత్తం ఎండ మంట పుట్టించనుంది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు పగటి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదు కానున్నాయని వాతావరణ శాఖ

మిగతా 2 లో

# నేటి నుంచి భూభారతి అమలు
## ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం

అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,ఏప్రిల్1 గాండీవం:**

తెలంగాణలో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం

2 లో

# జిఎస్టీ వసూళ్లలో 8,8శాతం వృద్ధి
## మార్చిలో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు

**హైదరాబాద్,ఏప్రిల్1 గాండీవం:**

దేశంలో జిఎస్టీ వసూళ్లు నెలనెలా భారీగా వసూలు అవుతున్నాయి. దీంతో కేంద్రానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. దేశంలో స్థూల వస్తు, సేవల పన్ను వసూళ్లు భారీగా నమోదయ్యాయి. మార్చి నెలకు గానూ 8.8 శాతం వృద్ధితో రూ.2 లక్షల కోట్ల మేర వసూళ్లు నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాలు పెరగడం, దిగుమతుల కారణంగా

మిగతా 2 లో

### దశాబ్దాలుగా ప్రజలను
## మోసం చేస్తున్న కూటములు

రెండు కూటములను సాగనంపండి
కేరళ ప్రచారంలో రాజ్‌నాథ్ సింగ్ పిలుపు



**తిరువనంతపురం,ఏప్రిల్1 గాండీవం:**

కేరళంలోని కష్టజీవులు, నిజాయతీపరులైన ప్రజలను దశాబ్దాలుగా లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, యునైటెడ్ డెమోక్రటక్ ఫ్రంట్‌లు వంచిస్తున్నాయని, రెండు కూటమిల్లో

మిగతా 2 లో

### అమరావతిపై చర్చలో
# కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ ఎంపిలు
తెలంగాణ విభజన హామీలు
నెరవేర్చాలన్న ఎంపి వంశీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్1 గాండీవం:**



ఏపీ అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సందర్భంగా లోక్ సభలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను కాంగ్రెస్ కాల్చిచంపిందని వ్యాఖ్యానించారు.

మిగతా 2 లో

### కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు
# తీపి కబురు
## ఇక నేరుగా ఖాతాల్లో జీతాలు జమచేయనున్న ప్రభుత్వం

వేలాది మంది ఉద్యోగులకు లబ్ది చేకూరే అవకాశం

**హైదరాబాద్,ఏప్రిల్1 గాండీవం:**




తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. గత కొన్నేళ్లుగా వేతనాల చెల్లింపులో ఎదురవుతున్న తీవ్ర జాప్యం, మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏప్రిల్ నెల నుంచి ఈ ఉద్యోగులందరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని

మిగతా 2 లో

### ప్రపంచానికి ఒరాకిల్
# భారీ కుదపు
## 30వేల మంది టెక్కీల తొలగింపు

అందులో 12వేలమంది భారతీయులు

**న్యూయార్క్,ఏప్రిల్1 గాండీవం:**



అమెరికా టెక్ దిగ్గజం ఒరాకిల్ మంగళవారం ఒక్కసారిగా భారీ లేఆఫ్స్‌కు శ్రీకారం చుట్టింది. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 1.62 లక్షల మంది సిబ్బందిలో 18 శాతం, అంటే దాదాపు 30,000 మందిని తొలగించినట్లు సమాచారం. వీరిలో ఏకంగా 12,000 మంది భారతదేశానికి చెందిన ఉద్యోగులే కావడం గమనార్హం. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 6 గంటలకు వేలాది మంది ఉద్యోగులకు ఒకేసారి లేఆఫ్

మిగతా 2 లో

### రష్యాలో కుప్పకూలిన
# సైనిక విమానం
## 29మంది దుర్మరణం చెందినట్లు ధృవీకరణ

**మాస్కో,ఏప్రిల్1 గాండీవం:**



క్రిమియాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. రష్యాకు చెందిన సైనిక విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 29 మంది దుర్మరణం చెందారు. ఆంటోనోవ్- 26 మోడల్‌కు చెందిన విమానం స్థానిక కాలమాన ప్రకారం మంగళవారం సాయంత్రం 6 గంటలకు క్రిమియా ద్వీపకల్పం మీదుగా వెళ్తోంది. అదే సమయంలో ఆ విమానానికి రాడర్‌తో సంబంధాలు తెగిపోయాయి. అయితే ఆ విమానం ఒక కొండను ఢీకొని కూలిపోయినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 23 మంది సైనికులు, ఆరుగురు సిబ్బంది ఉండగా.. వారందరూ మృతిచెందారని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

మిగతా 2 లో

# రెండు నెలలకు సరిపడా ముడి చమురు నిల్వలు

## పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ

**న్యూఢిల్లీ,ఏప్రిల్1 గాండీవం:**



రాబోయే రెండు నెలలకు సరిపడా ముడి చమురు నిల్వలు దేశంలో ఉన్నాయని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ బుధవారంనాడు తెలిపారు. రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, రిటైల్ అవుట్‌లెట్‌లలో ఇంధనం అందుబాటులో ఉందని, ఎలాంటి ఇంధన కొరత లేదని చెప్పారు. అంతర్జాతీయ ధరల ట్రెండ్‌ను ప్రస్తావిస్తూ, రెండు నెల క్రితం వరకూ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70 డాలర్లు ఉండగా, అది ఇప్పుడు 100 డాలర్లు దాటిందని చెప్పారు. ధరల్లో పెరుగుదల ఉన్నప్పటికీ దేశీయ వినియోగదారులకు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచలేదని తెలిపారు. 2022 ఏప్రిల్ 6 నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు పెంచలేదని, 2024 మార్చిలో ధరలు రూ.2 చొప్పున తగ్గించామని, ఇప్పటికీ అదే అమల్లో ఉందని వివరించారు. అంతర్జాతీయ ధరల్లో అస్థిరత నుంచి దేశీయ వినియోగదారుల పరిరక్షణకు భారత ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీ తగ్గించిందని, తద్వారా ధరల్లో ఎలాంటి పెరుగుదల లేకుండా చర్యలు తీసుకుందని చెప్పారు. దేశీయ మార్కెట్‌లో ఏటీఎఫ్, డీజిల్ లభ్యత కోసం ఎగుమతులపై సుంకం విధించినట్టు చెప్పారు. పెట్రోల్, డీజిల్ తగినంతగా అందుబాటులో ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్యానిక్ కొనుగోళ్లకు పాల్పడవద్దని కోరారు. గృహావసరాలు, సీఎన్‌జీ ట్రాన్స్‌పోర్ట్‌కు 100 శాతం సరఫరాకు భరోసా ఇచ్చారు. విస్తరణ ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. మార్చిలో 3,25,000 కనెక్షన్లకు నేచురల్ గ్యాస్ సరఫరా చేశామని, 2,85,000 కొత్త కనెక్షన్లు ఇచ్చామని, 3,50,000 కొత్త వినియోగదారులు కనెక్షన్ కోసం రిజిస్టర్ చేసుకున్నారని చెప్పారు. ల్పీజీకి సంబంధించి 60 శాతం దిగుమతులపై మనం ఆధారపడి ఉన్నామని చెప్పారు. అంతర్జాతీయంగా ఎల్పీజీ ధరలు 522 డాలర్ల నుంచి 780 డాలర్లకు పెరిగిందన్నారు. అయినప్పటికీ డొమెస్టిక్ వినియోగదారుల ఎల్‌పీజీ సిలెండర్ల ధరలను పెంచలేదని చెప్పారు. ధరల్లో పెరుగుదల వల్ల తలెత్తిన నష్టాన్ని తట్టుకునేందుకు ఆయిల్ మా÷-గ్గ÷టింగ్ కంపెనీలకు ప్రభుత్వం సపోర్ట్ అందిస్తోందన్నారు.

# నేడు నగరంలో హనుమాన్ శోభాయాత్ర

## 3వేల మందితో పోలీస్ బందోబస్తు

**హైదరాబాద్,ఏప్రిల్1 గాండీవం:**

నగరంలో హనుమత్ జయంతికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇకపోతే గురువారం హనుమత్ జయంతి సందర్భంగా శోభాయాత్ర నిర్వహించడం ఏటా ఆనవాయితీగా వస్తోంది. ఏప్రిల్ 2న హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉత్సవ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రధాన యాత్రతో పాటుగా సుమారు 168 శోభాయాత్రలు కలవనున్న నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా సుమారు 3వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.యాత్ర నిర్వాహకులతో వలంటీర్లకు తగిన శిక్షణ ఇచ్చి, రోప్ పార్టీ సభ్యులను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. పై ఓవర్లు, రైల్వే బ్రిడ్జిల వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు మళ్లింపులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గౌలిగూడ రామమందిరాన్ని దర్శించుకున్న సీపీ సజ్జనార్ అక్కడి నుంచి తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఉన్న 12 కిలోమీటర్ల శోభాయాత్ర మార్గాన్ని వాహనంపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో రోడ్లపై చెత్తాచెదారం, మట్టికుప్పలు, రాళ్లు లేకుండా, రోడ్లపైకి వచ్చే చెట్టుకొమ్మలు తొలగించే పనులు చేస్తున్నారు. ప్రజలు శాంతియుతంగా యాత్ర జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రష్యాలో కుప్పకూలిన సైనిక విమానం

మొదటిపేజీ తరువాయి

సాంకేతిక సమస్య కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని ప్రాథమిక అంచనా వేసింది. విమానంపై దాడి జరిగింది అనడానికి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపింది. ప్రమాదానికి గురైన ఆంటోనోవ్ ఎన్- 26 విమానాలను 1960 చివరలో ప్రవేశపెట్టారు. వీటిని సైనిక అవసరాలతో పాటు సరుకు రవాణాకు ఉపయోగిస్తుంటారు. అయితే ఈ మోడల్‌కు చెందిన విమానాలు గత కొన్నేళ్లుగా ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇదే ఏడాది దక్షిణ సూడాన్‌లో జరిగిన ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. 2022లో ఉక్రెయిన్‌లో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. 2020లో శిక్షణ విమానం కూలి 20 మంది మరణించారు.

# ఈ వేసవిలో మండుటెండలు ఖాయం

మొదటిపేజీ తరువాయి

హెచ్చరించింది. రానున్న మూడు నెలలకు దేశంలో వాతావరణ పరిస్థితులు, ఎండలు, వడగాడ్పులు, వర్షాలపై భారత వాతావరణ శాఖ(ఐఎండీ) బులెటిన్ విడుదల చేసింది. వచ్చే మూడు నెలలు రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారే అవకాశం ఉంది. ఏపీతోపాటు ఒడిశా, తెలంగాణలో కొంత భాగం, పశ్చిమ బెంగాల్, బిహార్, యూపీ, ఈశాన్య రాష్ట్రాల్లో పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదుకానున్నాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం లేదా అంతకంటే తక్కువగా నమోదవుతాయి. ఈ మూడు నెలల్లో ఎక్కువ రోజులు వడగాడ్పులు వీయనున్నాయి. ఏప్రిల్‌లో సగటున మూడు, నాలుగు రోజులు, మే, జూన్ నెల్లలో పది, అంతకంటే ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. రాత్రి వాతావరణం కూడా వేడిగానే ఉండనుంది. దేశంలోని 95 శాతం ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. ఏప్రిల్‌లో రాష్ట్రంలోని గోదావరి జిల్లాలు తప్ప మిగిలిన ప్రాంతాల్లో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఇక ఏప్రిల్‌లో ఈశాన్య రాష్ట్రాలు తప్ప దేశంలోని అనేక ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం నమోదుకానుంది. మార్చిలో సాధారణ వర్షపాతం 29.9 మిల్లీమీటర్లకుగాను 33.7 మిల్లీమీటర్లు నమోదైంది. 1901 నుంచి ఇప్పటి వరకు మార్చిలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవడం ఇది 23వ సారి. పసిఫిక్ మహాసముద్రంలో లానినా చివరిదశకు చేరుకుంది. కొద్దిరోజుల్లో తటస్థ పరిస్థితులకు చేరుకునే అవకాశం ఉందని అంతర్జాతీయ మోడల్స్ వెల్లడిస్తున్నాయి. దీనికి అనుగుణంగా ఏప్రిల్ నుంచి జూన్ వరకు తటస్థ పరిస్థితులు కొనసాగుతాయని, జూన్(నైరుతి రుతుపవనాల ప్రారంభం) నుంచే ఎల్‌నినో మొదలవుతుందని ఐఎండీ అంచనా వేసింది.

# అమరావతిపై చర్చలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

చివరి దశ ఉద్యమంలో కూడా 1200 మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందన్నారు. కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ ప్రజలు రాష్ట్రాన్ని సాధించుకున్నారన్న కిషన్ రెడ్డి.. సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ కల సాకారమైందన్నారు. అయితే గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారని ఆరోపించారు. ఏపీలో ఏడు ఎయిర్ పోర్టులు ఉంటే.. తెలంగాణలో ఒక్కటే ఎయిర్ పోర్టు ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహార శైలితోనే తెలంగాణకు ఎయిర్ పోర్టులు రాలేదన్నారు. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాలు కలిసి అభివృద్ధిలో ముందుకెళ్లాలని సూచించారు. అన్నదమ్ముల్లాగా అభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు. మోడీ అందిస్తున్న చేయత వల్ల తెలంగాణలో రైలు, రోడ్ల నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని అన్నారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీలు అభ్యంతర తెలిపారు. కిషన్ రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించు కోవాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలన్నారు. విభజన హామీలను కేంద్రం నెరవేర్చాలన్నారు. బీజేపీ ఇచ్చిన బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు మాట్లాడిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ తెలంగాణకు కేంద్రం బకాయిలు చెల్లించాలనన్నారు. ఏపీ చేపట్టిన బనకచర్లతో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తెలంగాణకు రావాల్సిన 200 టీఎంసీల నీళ్లు ఏపీ డైవర్ట్ చేస్తుందని ఆరోపించారు. బనకచర్లతో వందలాది ఎకరాలు నీట మునుగుతదన్నారు. తెలంగాణ కష్టాల మీద ప్రధాని మోదీ దృష్టిపెట్టాలన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్‌పోర్టు మంజూరు చేయాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్ పోర్టు కోసం రిక్వెస్ట్ చేశామన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్ పోర్టు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు అంతర్గాం మండల కేంద్రంలో ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 591 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని ప్రభుత్వానికి ఇప్పటికే నివేదిక అందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అక్కడ ఎయిర్ పోర్టు నిర్మాణం సాధ్యమవుతుందా అనే విషయమై ప్రీ ఫిజిబులిటీ స్టడీ చేసేందుకు రూ.40.53 లక్షల ఫీజును ఎయిర్? పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు చెల్లిస్తూ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ ఛీఫ్? సెక్రటరీ వికాస్? రాజ్ గతేడాదిలో ఉత్తర్వులు జారీ చేశారు.

# మంత్రి పొంగులేటి అక్రమాలపై హౌజ్ కమిటీ కోరాం

మొదటిపేజీ తరువాయి

సిట్టింగ్‌ను కాదని కడియం శ్రీహరికి కేసీఆర్ టికెట్ ఇచ్చారని గుర్తుచేశారు. అందుకే నువ్వు ఏ పార్టీలో ఉన్నావని కడియం శ్రీహరిని అడిగామని తెలిపారు. తనతోపాటు బీఆర్ఎస్ సభ్యులందరూ అడిగారని,ఇది తప్పా అని నిలదీశారు. కాంగ్రెస్ వాళ్ల దగ్గర ఎందుకు కూర్చున్నావని ప్రశ్నించాం.. అది తప్పా అని ప్రశ్నించారు. నువ్వు ఏ పార్టీ పక్షాన మాట్లాడుతున్నావని కడియం శ్రీహరిని అడిగామన్నారు. కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అందరూ నన్ను టా÷-గ్గ÷ట్ చేశారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడినందుకు తనను టార్గెట్ చేశారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన ఉద్యోగాలు అడిగినందుకు టార్గెట్ చేస్తున్నావా అని ప్రశ్నించారు. పెన్షన్లు ఎందుకు పెంచలేదని ప్రశ్నిస్తే టార్గెట్ చేస్తున్నావా అని నిలదీశారు. ప్రజల కోసం పోరాడుతున్నందుకే తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎథిక్స్ కమిటీకి కాంగ్రెస్ నేతల తిట్లు కనిపించవా అని ప్రశ్నించారు. దానం తిట్లు ఎథిక్స్ కమిటీకి రావా అని అడిగారు. అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు మాట్లాడిన బూతులు అందరూ చూశారని తెలిపారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్‌లో ఉంటే కేసీఆర్, హరీశ్‌రావును ఎందుకు విమర్శించారని ప్రశ్నించారు. హామీలపై మేం ప్రశ్నిస్తే మమ్మల్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని బయటపెడితే ప్రభుత్వం స్పందించడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మండిపడ్డారు. మైనింగ్‌పై జరుగుతున్న అవినీతిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. సభాసంఘం వేయాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. ఎమ్మెల్యే సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. నిజమైన నాయకులంటే పార్టీ లైన్‌లో ఉండాలి.. కానీ పార్టీ మారిన మనిషిని మీ భుజాల మీద ఎత్తుకుంటున్నారని మండిపడ్డారు.. తోటి శాసనసభ్యుడిని తిట్టేందుకు మంత్రులకు మైక్‌లు ఇచ్చారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రులు ఒక్కరైనా సబ్జెక్ట్ మాట్లాడారా అని ప్రశ్నించారు. స్వర్ణకారుల కష్టాల గురించి ఒక్కరైనా మాట్లాడారా అని అడిగారు. అవినీతి మంత్రిని, పార్టీ మారిన వ్యక్తిని వెనుకేసుకొచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే మా వెనుకాల కూర్చోవాలి కదా అని ప్రశ్నించారు. కడియం శ్రీహరి వంటి నాయకుడి మీరు వెనుకేసుకొస్తారా అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి ఏ పార్టీ అని మేం తప్పకుండా అడుగుతామని తెలిపారు. తొలిసారి అసెంబ్లీకి వచ్చిన ఎమ్మెల్యేలు రాజ్యాంగ విలువలు కాపాడాలని సూచించారు. అసెంబ్లీలో చర్చ చూసి పిల్లలు నవ్వుకుంటున్నారని అన్నారు. సభలో పాలసీల గురించి మాట్లాడుతున్నామా? అని అడిగారు. మనం చర్చించాల్సింది ప్రజల సమస్యల గురించి మాత్రమే అని స్పష్టం చేశారు.

# అడుగంటుతున్న జూరాల ప్రాజెక్ట్

మొదటిపేజీ తరువాయి

దీని ప్రభావం కోయిల్ సాగర్ చివరి ఆయకట్టుపై తీవ్రంగా పడుతోంది, సాగునీరు అందక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయే స్థితికి చేరుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కోయిల్ సాగర్ ఆయకట్టును ఆదుకోవడానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని , సంబంధిత మంత్రిని కోరారు.మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ఈ సాగునీటి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో ఫోన్ లో మాట్లాడి, జూరాలకు కనీసం 5 టీఎంసీల నీటిని తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఫోన్ సంప్రదింపులకే పరిమితం కాకుండా, ఈ సమస్య పరిష్కారం కోసం పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు , ఎమ్మెల్యేల బృందం మరో వారం రోజుల్లో బెంగళూరు వెళ్లి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను నేరుగా కలవాలని నిర్ణయించుకుంది. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీటిని విడుదల చేస్తేనే ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసే అవకాశం ఉంటుంది.

# రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

మొదటిపేజీ తరువాయి

నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# దశాబ్దాలుగా ప్రజలను మోసం చేస్తున్న కూటములు

మొదటిపేజీ తరువాయి

ఎవరో ఒకరిని ఎంచుకోవడం కాకుండా రెండింటినీ ఇంటికి సాగనంపాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరవూర్ నియోజకవర్గంలో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. ఎల్డీఎఫ్, యూడీఎఫ్ జెండాలు, గుర్తులు వేరైనప్పటికీ వాటి ప్రవర్తన, క్యారెక్టర్ ఒకటేనని చెప్పారు. ఆలోచనా ధోరణి కూడా ఒకటేనన్నారు. సమాజాన్ని విడగొట్టడం, కేరళం ఆర్థిక వ్యవస్థను పతనం చేయడం కోసం పనిచేస్తుంటాయని విమర్శించారు. ఎల్డీఎఫ్ అంటే లూటీలు, విభజనలు, వైఫల్యం(లూట్, డివిజన్, ఫెయిల్యూర్) అని రాజ్‌నాథ్ నిర్వచించారు. యూడీఎఫ్‌ను నమ్మదగని, నిజాయతీలేని, మోసపూరితమైనది(అన్‌ట్రస్ట్‌వర్తీ, డిసానెస్టీ, ఫ్రాడ్)గా రాజ్‌నాథ్ అభివర్ణించారు. రెండిట్లోనూ 'ఎఫ్' అనేది కామన్ అనీ, 'ఫ్రంట్' అంటే కరప్షన్ అని ఘాటుగా విమర్శించారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఈ సారి కేరళం ఎన్నికల్లో ఎల్డీఎఫ్, యూడీఎఫ్‌కు గట్టి సవాల్ విసిరేందుకు ప్రచారం ముమ్మరం చేస్తోంది. సీపీఎం సారథ్యంలోని ఎల్డీఎఫ్ దశాబ్ద కాలంగా అధికారంలో ఉంది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ సారథ్యంలో ఎల్డీఎఫ్ కూటమి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు పట్టుదలగా ఉంది. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ పినరయి విజయన్ వైఫల్యాలను ఎండగడుతూ ఈ సారి 100 సీట్లలో తమ గెలుపు ఖాయమంటూ ప్రచారం సాగిస్తోంది. కాగా, బీజేపీ ఓట్ షేర్ కొన్నేళ్లుగా గణనీయంగా పెరిగిందని, ఓటర్లు ఇప్పుడు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారని ఎన్డీయే అభ్యర్థి అనూప్ ఆంటోని తెలిపారు. కాగా, కేరళం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒకే విడతలో ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# నేటి నుంచి భూభారతి అమలు

మొదటిపేజీ తరువాయి

కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి,నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి అమలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై బుధవారం అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు . ఈ సందర్భంగా భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలోనే భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే నక్ష లేని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, భూధార్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఒక్క క్లిక్‌తో రైతుల భూములకు సంబంధించిన పూర్తి సమాచారం లభించేలా పోర్టల్‌ను రూపొందించామని, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు పొందవచ్చని చెప్పారు. ధరణిలో 36 మాడ్యూల్స్ ఉండగా.. వాటి గందరగోళానికి చెక్?పెడుతూ భూభారతిలో అన్నింటినీ ఒకే చాప్టర్ కిందకు తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు.

# ప్రపంచానికి ఒరాకిల్‌భారీ కుదపు

మొదటిపేజీ తరువాయి

మెయిల్స్ పంపించారు. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా వారి రోల్స్ అవసరం లేదని పేర్కొంటూ తొలగింపు ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 31నే వారి చివరి పనిదినంగా ప్రకటించడంతో పాటు, కంపెనీ ల్యాప్‌టాప్‌లు, సిస్టమ్‌ల యాక్సెస్‌ను వెంటనే నిలిపివేయడం ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ లేఆఫ్స్ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడింది. ఒరాకిల్ ఇండియాలో సుమారు 30,000 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, వారిలో గణనీయమైన శాతం ఈ కోతలకు గురైనట్లు సమాచారం. అమెరికా, కెనడాలో తొలగించిన ఉద్యోగుల్లో కూడా పెద్ద సంఖ్యలో భారతీయులే ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మేనేజీరియల్ స్థాయిలో ఉన్న ఉద్యోగులే ఎక్కువగా ఈ వేటుకు గురైనట్లు సమాచారం. ఇది ఒక్క విడత మాత్రమేనని, ఇంకా మరిన్ని లేఆఫ్స్ ఉండే అవకాశం ఉందన్న వార్తలు ఉద్యోగుల్లో ఆందోళన పెంచుతున్నాయి. ఏ సమయంలోనైనా మరో చేదు వార్త వినాల్సి వస్తుందేమోనని ఐటీ ఉద్యోగులు టెన్షన్ పడుతున్నారు. ఒరాకిల్ ప్రస్తుతం నష్టాల్లో లేదు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో కంపెనీ లాభాలు గత ఏడాదితో పోలిస్తే 95శాతం పెరిగి 6.13 బిలియన్ డాలర్లకు చేరాయి. అయితే, కంపెనీ ఇప్పుడు ఏఐ డేటా సెంటర్ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టుతోంది. సుమారు 156 బిలియన్ డాలర్ల ప్రాజెక్ట్ చేపట్టగా, అందులో భాగంగా ఇప్పటికే 50 బిలియన్ డాలర్లు అప్పు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఖర్చులను తగ్గించేందుకు ఉద్యోగాల కోతలు విధిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చర్యల ద్వారా కంపెనీకి దాదాపు 10 బిలియన్ డాలర్ల వరకు నగదు ఆదా అవుతుందని అంచనా. ఇక తొలగించిన ఉద్యోగులకు కంపెనీ కొన్ని పరిహారాలు ప్రకటించింది. అదనంగా మూడు నెలల జీతం,కంపెనీలో పని చేసిన ప్రతి ఏడాదికి 15 రోజుల జీతం, మిగిలిన సెలవులను నగదుగా మార్చుకునే అవకాశం,కార్మిక చట్టాల ప్రకారం గ్రాట్యుటీ.అయితే, ఈ ప్రయోజనాలు కంపెనీ నిర్దేశించిన గడువులోపు రాజీనామా చేసిన వారికే వర్తిస్తాయని పేర్కొన్నారు.

# జీఎస్టీ వసూళ్లలో 8,8శాతం వృద్ధి

మొదటిపేజీ తరువాయి

పన్ను వసూళ్లు ఈస్థాయిలో పెరిగినట్లు ప్రభుత్వ గణాంకాలను బట్టి తెలుస్తోంది. గతేడాది మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ.1.83 లక్షలుగా నమోదయ్యాయి. దేశీయంగా విక్రయాల ద్వారా 5.8 శాతం వృద్ధితో రూ.1.46 లక్షల కోట్ల మేర జీఎస్టీ ఆదాయం సమకూరగా.. దిగుమతుల రూపంలో 17.8 శాతం వృద్ధితో రూ.53,861 కోట్ల వసూళ్లు నమోదయ్యాయి. రిఫండ్ల సర్దుబాటు అనంతరం నికరంగా జీఎస్టీ వసూళ్లు రూ.1.78 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తానికి 8.3 శాతం వృద్ధితో జీఎస్టీ వసూళ్లు రూ.22.27 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది.

# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

మొదటిపేజీ తరువాయి

స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు.ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. లోక్‌సభలో ఆమోదం పొందిన అనంతరం ఈ బిల్లు రాజ్యసభకు వచ్చినట్లు సెక్రటరీ జనరల్ ప్రకటించారు. గురువారం కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ దీన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మొదలు దాదాపు గంటసేపు బిల్లుపై చర్చ జరిగే అవకాశం ఉంది. అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంతో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. అమరావతి బిల్లుపై చర్చలో 11 పార్టీలకు చెందిన 18 మంది ఎంపీలు పాల్గొన్నారు. చర్చ తర్వాత అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు. అమరావతి రైతుల త్యాగం అపారమైందని పలువురు ఎంపిలు అన్నారు. లోక్‌సభలో ఎంపీ మాట్లాడుతూ.. రైతుల త్యాగం ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రైతు భూమి కేవలం ఆస్తి కాదని, అది వారి జీవితంతో సమానమన్నారు. తండ్రికి బిడ్డతో ఉండే అనుబంధం ఎలా ఉంటుందో రైతుకు భూమితో బంధం ఉంటుందని వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం రైతులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి సుమారు 33 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. ఈ త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది తెలిపారు. వైసీపీ నేతలు అమరావతిని తక్కువ చేసి మాట్లాడారని మండిపడ్డారు. అమరావతి అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న సమయంలో వైసీపీ సభ్యులు వాక్‌అవుట్ చేయడం దురదృష్టకరమన్నారు. ఇది రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను అవమానించినట్లే పలువురు ఎంపిలు తెలిపారు.

# యుద్ధం ముగింపునకు సిద్ధమే

మొదటిపేజీ తరువాయి

యుద్ధం ముగించాలంటే తాము విధించిన షరతులకు అంగీకరించాలని ఇరాన్ అధ్యక్షుడు పేర్కొన్నారు. ముఖ్యంగా భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కావనే బలమైన హామీ ఇవ్వాలన్నారు. అప్పుడు ఈ యుద్ధం ముగించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇరాన్ అధ్యక్షుడితో జరిగిన సంభాషణ తర్వాత ఆంటోనియో కోస్టా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులను తగ్గించుకోవాలని కోరారు. దౌత్య మార్గాలతో సమస్యను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం గురించి ప్రస్తావించారు. అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నుంచి తనకు నేరుగా సందేశాలు అందుతున్నాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. అయితే, ఆ దేశంతో చర్చలు జరుపుతున్నామనేది దాని ఉద్దేశం కాదన్నారు. మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని సందేశాలు మధ్యవర్తుల ద్వారా కూడా వచ్చాయన్నారు. యూఎస్‌తో తాము ఎలాంటి అధికారిక చర్చలు జరపడం లేదని.. ఆ దేశం చేసిన ప్రతిపాదనలపై తాము ఇంకా స్పందించలేదని వెల్లడించారు. కాల్పుల విరమణకు తాము అంగీకరించమని.. యుద్ధం ముగింపును మాత్రమే తాము కోరుకుంటున్నామని అరాగ్చీ స్పష్టం చేశారు.

# సోషల్ మీడియా వేదికగా వ్యతిరేక పోస్టులపై ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం ఉపక్రమిస్తోంది. అందుకోసం దేశ భద్రత పేరిట కొత్త ప్రతిపాదనలను కేంద్రం తీసుకు వస్తుంది. అందుకోసం ఐటీ రూల్స్ సవరణకు కేంద్రం ఇప్పటికే సిద్ధమైంది. దాంతో కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై సోషల్‌మీడియా ఖాతాలో ఏదైనా వ్యతిరేక పోస్టు పెడితే ఇక చట్ట పరమైన శిక్షలు తప్పవు.ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సోషల్‌మీడియా వేదికల ద్వారా ఇకపై ఏదైనా పోస్ట్ చేస్తే, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వ శాఖల నుంచి నోటీసులు అందుకునే అవకాశం ఉంది. ఇక ఆన్‌లైన్ వేదికలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే యూజర్ల, కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లను సైతం న్యూస్ పబ్లిషర్లుగానే ఇకపై కేంద్రం చూడబోతున్నదన్నది స్పష్టం కానుంది.మైనా అభ్యంతరకర పోస్టులు పెడితే.. నేరుగా యూజర్లకే నోటీసులు పంపాలనే సమాలోచన కేంద్రం చేస్తోంది. ఈ మేరకు ఐటీ నిబంధనలతోపాటు 2021లో కొన్ని సవరణలు ప్రతిపాదిస్తూ సోమవారం కేంద్రం ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. దీనిపై ఏప్రిల్ 14వ తేదీ నాటికి అభిప్రాయాలు తెలియజేయాల్సి ఉందని కేంద్రం స్పష్టం చేసింది.

# కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకుతీపి కబురు

మొదటిపేజీ తరువాయి

స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనాలు అందుతుంటాయి. దీనివల్ల కమిషన్ల పేరిట కొంత మొత్తం కట్ అవ్వడమే కాకుండా, నెలల తరబడి జీతాలు రాక కార్మికులు ఇబ్బందులు పడేవారు. తాజా నిర్ణయంతో మున్సిపాలిటీలు, గురుకులాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య శాఖ , మైనార్టీ సంక్షేమ శాఖల్లో పనిచేసే వేలాది మందికి లబ్ది చేకూరనుంది. నేరుగా ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతుంది.ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు ప్రస్తుతం ఏ విధంగానైతే 'ఇంటిగ్రేటెడ్ ÷నాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా జీతాలు అందుతున్నాయో, అదే విధానాన్ని కాంట్రాక్ట్ సిబ్బందికి కూడా వర్తింపజేస్తున్నారు. దీని కోసం ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులు సిబ్బంది ఆధార్ కార్డులను వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసే ప్రక్రియను పూర్తి చేశారు. ఉన్నతాధికారులకు ఇందుకు సంబంధించిన డేటాను కూడా పంపడం జరిగింది. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులు, టెక్నికల్ వర్కర్లు గతంలో అనేక కష్టాలు పడేవారు. స్థానిక పన్నులు వసూలైతేనే జీతాలు ఇస్తామనే నిబంధనలతో అధికారులు వారిపై ఒత్తిడి తెచ్చేవారు. టా÷-గ్గ÷ట్లు పూర్తికాకపోతే నెలల తరబడి వేతనాలు ఆగిపోయేవి. దీంతో కార్మికులు తమ నిత్యవసరాల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలయ్యేవారు. ఇప్పుడు ప్రభుత్వం నేరుగా నిధులు విడుదల చేయనుండటంతో, పన్నుల వసూళ్లతో సంబంధం లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే జీతం వచ్చే అవకాశం ఏర్పడింది.

# కొత్తగా నమోదు చేసుకున్న రైతులకు ఊరట

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా పట్టా పొందిన సుమారు 85 వేల మంది రైతులు ఉన్నారని అంచనా వేయగా, వారిలో ఇప్పటికే 62 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను వ్యవసాయ శాఖ ప్రస్తుతం క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రైతుల అర్హత, భూమి వివరాలు, పట్టాదారుల నిజానిజాలను నిర్ధారించిన తర్వాత వారం, పది రోజుల్లో తుది జాబితాను సిద్ధం చేయనున్నారు. అర్హులుగా తేలిన కొత్త రైతులకు ఏప్రిల్ 15 నుంచి 20వ తేదీల మధ్య యాసంగి రెండో విడత రైతు భరోసా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ సీజన్‌లో సుమారు రూ. 9,000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత వానాకాలం సీజన్‌లో లబ్ది పొందిన ప్రతి రైతుకు, ఈ యాసంగిలో కూడా ఎటువంటి కోతలు లేకుండా పూర్తిస్థాయి పెట్టుబడి సాయం అందనుంది. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో సుమారు 69.39 లక్షల మంది రైతులకు ఎకరానికి రూ. 6,000 చొప్పున మొత్తం రూ. 8,744.13 కోట్లను కేవలం తొమ్మిది రోజుల వ్యవధిలోనే పంపిణీ చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించింది. రైతు భరోసా లబ్దిదారుల సంఖ్యలో నల్లగొండ జిల్లా 5.22 లక్షల మందితో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో సంగారెడ్డి (3.53 లక్షలు), ఖమ్మం (3.35 లక్షలు), సిద్ధిపేట (3.18 లక్షలు) జిల్లాలు ఉన్నాయి.

# జాతీయ స్థాయిలో తెలంగాణ పంచాయతీలకు ప్రతిష్టాత్మక అవార్డులు

## అభినందించిన మంత్రి సీతక్క

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 01 గాండీవం :**

గ్రామీణాభివృద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరుస్తూ తెలంగాణ రాష్ట్రంలోని పంచాయతీలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు, కింద రాష్ట్రానికి చెందిన పంచాయతీలు అవార్డులు సాధించడం విశేషం.వికారాబాద్ జిల్లా పరిధిలోని కోటేపల్లి మండల పరిధిలోని మోతుకుపల్లి గ్రామ పంచాయతీ "గుడ్ గవర్నెన్స్" విభాగంలో అవార్డు సాధించింది. గ్రామ స్థాయిలో పారదర్శక పరిపాలన, ప్రజల భాగస్వామ్యం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో చూపిన ప్రతిభకు గుర్తింపు లభించింది.అలాగే సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామ పంచాయతీ "విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ" విభాగంలో జాతీయ అవార్డుకు ఎంపికైంది. మహిళా సాధికారత, భద్రత, సంక్షేమ కార్యక్రమాల అమలులో చూపిన కృషి కి గాను ఈ అవార్డు దక్కింది.దేశవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ముందంజలో ఉన్న పంచాయతీలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డులు ప్రదానం చేస్తోంది. ఈ నేపథ్యంలో రెండు విభాగాల్లో తెలంగాణకు అవార్డులు రావడం పట్ల పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు. "తెలంగాణ రాష్ట్రానికి చెందిన గ్రామ పంచాయతీలు జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడం గర్వకారణం. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన, మహిళా



సాధికారత దిశగా మా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఇది నిదర్శనం. అవార్డులు అందుకున్న మోతుకుపల్లి, ఫసల్వాడి గ్రామ పంచాయతీల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి సిబ్బందిని అభినందిస్తున్నాను. ఇలాంటి విజయాలు ఇతర పంచాయతీలకు స్ఫూర్తిగా నిలుస్తాయి " అని తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డీ ఎం హెచ్ ఓ. డా. తుకారాం రాథోడ్

**. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, ఏప్రిల్1, గాండీవం**

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ , పి హెచ్ సీ ఎంపీ బంజార ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న ఆరోగ్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా రోగనిరోధక టీకాల కార్యక్రమం (ఇమ్మునిజేషన్ సెషన్) ను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, చిన్నారులకు టీకాలు వేయించే తల్లిదండ్రులతో మాట్లాడి, టీకాల ప్రాముఖ్యత, సమయానికి టీకాలు వేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.అనంతరం అక్కడ పనిచేస్తున్న వైద్య సిబ్బంది, ఎంపీ హెచ్ ఏ (పురుషులు) సూపర్వైజర్లతో సమావేశమై, ప్రస్తుత ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు, గ్రామ స్థాయిలో జరుగుతున్న సేవలు, ఎదుర్కొంటున్న సమస్యలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ సిబ్బందికి పలు ముఖ్య సూచనలు జారీ చేశారు:ప్రతి గ్రామంలో ఆరోగ్య విద్యా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించి, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించాలి సిబ్బంది తమ టూర్ డైరీలను ప్రతిరోజూ సమయానికి పూర్తి వివరాలతో నిర్వహించాలి.నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యకలాపాలన్నింటికీ సంబంధించి సరైన డాక్యుమెంటేషన్ ఉండేలా చూడాలి గ్రామ స్థాయిలో నిర్వహించిన సమావేశాలు, శిబిరాలు, అవగాహన కార్యక్రమాలలో పాల్గొన్న ప్రజల వివరాలు, వారి సంతకాలు మరియు చర్చించిన అంశాల నిమిషాలను రికార్డుల్లో నమోదు చేయాలి ఆరోగ్య సేవల నాణ్యతను మెరుగుపరచి, ప్రతి అర్హుడికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలిఅదేవిధంగా డెంగ్యూ, మలేరియా, ఫిలేరియా, జపనీస్ ఎన్సెఫలైటిస్ వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ వ్యాధుల నివారణకు సంబంధించిన చర్యలను గ్రామస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు దోమల పెరుగుదలను నివారించే



చర్యలు, శుభ్రత, నిల్వ నీటిని తొలగించడం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పీఓ (సీహెచ్ఐ) డా. ప్రతాప్ , డా. జి. పవని ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని డీఎంహెచ్ఓ తెలిపారు.

# హనుమాన్ జయంతి ఆహ్వాన పత్రాలు, పలు సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించిన

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**తెలంగాణ ఏప్రిల్ 1 గాండీవం**

కంటోన్మెంట్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాల నుంచి గురువారం పలువురు ఎమ్మెల్యే శ్రీగణేష్ ను వారి నివాసంలో కలిసి తమ సమస్యలను వినతి పత్రాల ద్వారా అందజేశారు =ూ లు, ఆశావర్కర్లు తమ వేతనాల పెంపు అంశాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరగా, మీ విలువైన సేవలను గుర్తించిన ప్రభుత్వం మీ జీతాల పెంపు పట్ల కృతనిశ్చయంతో ఉందని, ముఖ్యమంత్రి గారి ధృష్టిలో కూడా ఈ అంశం ఉందని, తప్పకుండా తాను కూడా వ్యక్తిగతంగా మాట్లాడుతానని చెప్పారు.అలాగే రేపటి హనుమాన్ జయంతి సందర్భంగా పలు కాలనీలు, బస్తీల నుంచి వచ్చి ఎమ్మెల్యేకు ఆహ్వానాలు అందించారు. పలు అంశాలపై ఎమ్మెల్యే వినతి పత్రాలు స్వీకరించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి ఫోన్ ద్వారా తీసుకు వెళ్ళి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు



# ఓదెల మల్లన్న దేవాలయ ధర్మకర్త కొండ శ్రీనివాస్ కు పితృవియోగం

## -- పరామర్శించిన పాత్రికేయులు

**కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 01, గాండీవం :**

కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన ఓదెల మల్లన్న దేవాలయ ధర్మకర్త కొండ శ్రీనివాస్, వారి సోదరుడు కొండ రాయమల్లు ల తండ్రి చంద్రయ్య (95) ఇటీవల మృతి చెందగా మంగళవారం పెగడపల్లిలోని వారి నివాసంలో పాత్రికేయులు పరమర్శించి చంద్రయ్య చిత్రపటానికి పూలు వేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.మృతుడు చంద్రయ్య చిన్న అల్లుడు పాత్రికేయుడు గాదర్ల వెంకట రాజం,తో పాటు పాత్రికేయులు జిలుకర రమేష్,ముస్కు అశోక్,మేడి దేవేందర్,రామగల్ల సురేష్,ఓడ్నాల అజయ్,బంగారి నవీన్,మరియు కటకం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




# పరిగిలో అక్రమ గ్యాస్ సిలిండర్లు కుళ్ళిన మాంసం మరియు కల్తీ ఐస్క్రీమ్ కేంద్రాల పైన టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు -

## జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా

**గాండీవంవికారాబాద్ ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఞూా గారి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్కే అన్వర్ పాషా మరియు వారి బృందం పరిగి పట్టణ పరిధిలో నిర్వహించిన ఈ దాడులలో అక్రమ గ్యాస్ సిలిండర్ల నిల్వ, కుళ్ళిన మాంసం విక్రయం మరియు నిబంధనలకు విరుద్ధంగా ఐస్క్రీమ్ల తయారీ చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.మొదటి ఘటనలో, పరిగి విద్యానగర్ కాలనీకి చెందిన కృష్ణ (35) అనే వ్యక్తి తన నివాసంలో అక్రమంగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచినట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈ తనిఖీల్లో 5 నిండుగా ఉన్న సబ్సిడీ సిలిండర్లు, 4 ఖాళీ సిలిండర్లు మరియు 3 కమర్షియల్ నిండు సిలిండర్లతో కలిపి మొత్తం 12 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. రెండో ఘటనలో,పరిగి విద్యానగర్ కాలనీలో నివాసముండే మహ్మద్ ఖలీల్ (34) అనే వ్యక్తి తన మటన్ షాపునకు సంబంధించి సుమారు 35 కిలోల కుళ్ళిన మాంసాన్ని నిల్వ ఉంచినట్లు గుర్తించి, దానిని సీజ్ చేశారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు ఆదేశించారు.అదేవిధంగా, పరిగి మెయిన్ రోడ్డులో ఎలాంటి అనుమతులు లేకుండా, గడువు ముగిసిన ముడి సరుకులు మరియు పారిశ్రామిక రంగులు ఉపయోగించి ఐస్క్రీమ్లు తయారు చేస్తున్న శ్రీ నిత్య ఐస్క్రీమ్ యూనిట్పై పోలీసులు దాడి చేశారు. దీని నిర్వాహకుడు వికారాబాద్కు చెందిన వర్కాల హన్మంతు (45) నుంచి సుమారు కల్తీ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.మరో ఘటనలో సిద్ధార్థ కాలనీకి చెందిన కె. రమేష్ (42) తన నివాసంలోనే తయారీ తేదీ, గడువు తేదీలు లేకుండా మహా ఐస్క్రీమ్ పేరుతో ఐస్క్రీమ్లు తయారు చేస్తుండగా పట్టుబడ్డారు. పట్టుబడిన నిందితులందరినీ తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పరిగి పోలీస్ స్టేషన్కు అప్పగించి,కేసులు నమోదు చేసి నట్లు ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా గారు వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఞూా గారు మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఎటువంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. కేవలం లాభాల కోసం కల్తీ ఆహార పదార్థాలు తయారు చేయడం, గడువు ముగిసిన లేదా కుళ్ళిన పదార్థాలను




విక్రయించడం చాలా తీవ్రమైన నేరం. ఇలాంటి చర్యలు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయి. అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నిల్వ చేయడం కూడా చట్ట విరుద్ధమే కాకుండా, అగ్ని ప్రమాదాలకు దారితీసే ప్రమాదం ఉంది. ఇటువంటి నిర్లక్ష్య చర్యలు సమీప ప్రాంత ప్రజల భద్రతకు కూడా ముప్పుగా మారుతాయి. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.ప్రత్యేకంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార పదార్థాల నాణ్యతపై అధికారులు మరింత కఠినంగా నిఘా ఉంచుతున్నారు. హోటళ్లు, మాంసం దుకాణాలు, ఐస్క్రీమ్ తయారీ కేంద్రాలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. లైసెన్సులు లేకుండా వ్యాపారం నిర్వహించడం లేదా నిబంధనలకు విరుద్ధంగా నిల్వలు ఉంచడం పట్ల కఠిన చర్యలు తీసుకుంటాం.ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాయి. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు," అని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు.

# వివాహ వేడుకల్లో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర, ఏప్రిల్ 1 గాండీవం:**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం పెద్ద రాజమూర్ మాజీ సర్పంచ్ వేముల లలితమ్మ, కృష్ణారెడ్డిల కుమారుడు సుదర్శన్ రెడ్డి వివాహ వేడుకల్లో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరుల మాజీ ఎమ్మెల్యే ఆశీర్వదించారు. అలాగే దేవరకద్ర మున్సిపల్ కేంద్రంలో కేంగూరి రాందాస్ అన్న కుమారుడి వివాహ వేడుకల్లో కూడా మాజీ ఎమ్మెల్యే ఆల పాల్గొన్నారు. అలాగే కుమ్మరి వీరేష్, సాయి నూతన గృహప్రవేశ వాస్తు పూజ కార్యక్రమంలో కూడా మాజీ ఎమ్మెల్యే ఆల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

## -- ఎకరాకు40 వేల నష్టపరిహారం అందించాలి

## -- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**కాల్వ శ్రీరాంపూర్, ఏప్రిల్ 01, గాండీవం :**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల (జగ్గయపల్లి) గ్రామాల్లో ఇటీవల ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిని నేలకొరిగిన మొక్కజొన్న పంటలను పరిశీలించిన పెద్దపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేసారు.. ఆరుకాలం చెమటోడ్చి పండించిన పంట నెలకొరగడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని,వారిని ప్రభుత్వం ఆదుకొని అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్యాల గ్రామ సర్పంచ్ భూస సదాశివారెడ్డి గారితో పాటు కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ మరియు మాజీ జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష-అనీల్ మరియు ఉప సర్పంచ్ లోనే సదయ్య, మాజీ సర్పంచ్ జక్కె రవీందర్,ఉల్లి సురేందర్, శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి-రాజు, మాజీ వైస్ చైర్మన్ కామిడి సంధ్యా వెంకట్ రెడ్డి, జక్కె విష్ణువర్ధన్,,శ్రీనివాస రెడ్డి,సాగర్ రెడ్డి ,లెక్కల వేణుగోపాల్ రెడ్డి,పిన్నింటి సంపత్ రెడ్డి, మాతంగి హరీష్, కంది రమేష్, కామిడి రామ్ రెడ్డి, కాసర్ల సదా శివ రెడ్డి, రాపర్తి మల్లయ్య, వేల్పుల సంపత్, బొల్లి సతీష్,,పెంద్రు రఘుపతి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్ద ఎరబాటి రవి,,ఒడ్నాల శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకుడు కుంభం రాజు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రుద్రారంలో ఘనంగా హనుమాన్ జయంతి

## హనుమాన్ దేవాలయం పునర్నిర్మానానికి భూమి పూజ

## హాజరైన ఎమ్మెల్యేగూడెం మహిపాల్ రెడ్డి

**సంగారెడ్డి/ పటాన్చెరు ప్రతినిధి. గాండీవం :**



హనుమంతుడు భక్తి, శక్తి, వినయం, నిస్వార్థ సేవలకు ప్రతీక అని.. ఆయన జీవితం మనుషులందరికీ ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం గ్రామ పరిధిలోని జాతీయ రహదారి పక్కన గల వీర హనుమాన్ దేవాలయం పరిధిలోగల హనుమాన్ విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇటీవల వీర హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాలు ధ్వంసం చేసిన నేపథ్యంలో.. దేవాలయం పునర్నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాలు ఎంత గానో దోహదపడతాయని తెలిపారు. హనుమాన్ దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.



# కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలిగా భాధ్యతలు చేపట్టిన షేక్ షాజహాన్ పర్వీన్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, ఏప్రిల్ 1, గాండీవం**

మార్చి 26 న కొత్తగూడెం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం 2026 - 27 ఎన్నికల్లో వైస్ ప్రెసిడెంట్ - 1 గా పోటీ చేసి ఘన విజయం సాధించిన సీనియర్ మహిళ న్యాయవాది షేక్ షాజహాన్ పర్వీన్ నేడు భాధ్యతలు స్వీకరించారు. గత 16 సంవత్సరాలుగా న్యాయవాదా వృత్తి లో ఉన్న షాజహాన్ పర్వీన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు మొట్టమొదటి ఉపాధ్యక్షురాలు గా గెలిచి చరిత్ర సృష్టించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రధాన అధికారి పలివేల గణేష్ బాబు చేతులు మీదిగా నియమకం పత్రం అందుకున్న పర్వీన్ తనపై నమ్మకం తో తనకు ఓటువేసి గెలిపించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభ్యున్నతి కోసం న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తానని షాజహాన్ పర్వీన్ తెలిపారు.



# స్కూల్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ప్రోత్సహించిన

## బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్.

**సంగారెడ్డి జిల్లా గాండీవం దినపత్రిక ఏప్రిల్ 1**

పటాన్‌చెరు పట్టణంలోని ముదిరాజ్ భవన్ లో శ్రీ సాయి హై స్కూల్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ నాయకులు, వీణ= ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని విద్యార్థులకు పట్టాలు అందజేసి వారి భవిష్యత్తు విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ చిన్నారులు ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణ, నైతిక విలువలు మరియు పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పట్లోళ్ల ప్రేమ్ సాగర్ రెడ్డి గారు, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు వీ= యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# .. ప్రతి ఉద్యోగంలో రిటైర్మెంట్ అనేది ఉంటుంది.

. 30 సంవత్సరాలు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు పనిచేసిన కృష్ణమూర్తి.

. ఉద్యోగ విరమణ సమయంలో ఆర్టీసీ డిపోలో అందరికీ వీడుకోలు పలకడం అభినందనీయం..

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్ 01 గాండీవం :**


సంగారెడ్డి పట్టణంలో ఆఫీసులో పనిచేస్తున్నటువంటి కృష్ణమూర్తి కండక్టర్గా విధుల నిర్వహణలో భాగంగా ఈరోజు రిటైర్మెంట్ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగినది. ప్రతి ఉద్యోగంలో రిటర్మెంట్ అనేది ఒక భాగమని అలాంటప్పుడు అందరికీ ఉద్యోగ విరమణ ఉంటుందని తెలియజేశారు. ముఖ్య అతిథిగా హాజరైనటువంటి కాసాలా బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆర్టీసీ పనిచేస్తున్నటువంటి కార్మికులు అలాగే వారి యొక్క బంధువులు అందరు కూడా డిపోలో అన్ని విధాల చర్యలు తీసుకొని రిటర్మెంట్ తీసుకోవడం అనేది జీవితంలో ఒకేసారి అని ఆయన తెలపడం జరిగింది. అలాగే పల్లె కృష్ణమూర్తి కుటుంబం చల్లగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలని వచ్చినటువంటి అతిధులందరూ తెలపడం జరిగినది. ఇలాంటి అప్పుడు ప్రజలందరూ కోరుకునే విధంగా ఉద్యోగ విరమణ చేయడం అందరికి సంబంధించిన విషయం కాబట్టి అట్టి సంబంధిత కార్యక్రమంలో ఆయన 30 సంవత్సరాలు ఉద్యోగంలో పనిచేసే గర్వంతో ఈ లోటు పాటలు లేకుండా ఉద్యోగంలో చేసుకొని రిటైర్మెంట్ అనేది ఈరోజుతో ముగిసిపోయిందని తెలియజేశారు. ఇలాంటి అప్పుడు ప్రతి వారు వచ్చి ఆయనకు అభినందనలు తెలిపి అన్నప్రసాదాలు స్వీకరించారు.




# ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ అందచేత..

**సంగారెడ్డి జిల్లా,ప్రతినిధి,ఏప్రిల్ 01 గాండీవం :**

ఈరోజు గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి అంజిరెడ్డి కార్యాలయం లో సీఎం రిలీఫ్ ఫండ్ వెండికోల్ గ్రామానికి చెందిని బేగరి అడివయ్య కు అందచేయడం జరిగింది. దీంట్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి ఒ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి , బీజేపీ రాష్ట్ర నాయుకులు దేష్పాండే బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహ రెడ్డి, చౌటకూర్ బీజేపీ మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, బీజేవైఎం నాయకులు శివ కుమార్ పాల్గొన్నారు



# సాహితీ హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్ 01 గాండీవం :**

సాహితీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా కేంద్ర ఆసుపత్రి ఆవరణలో సాహితీ హాస్పిటల్ ఎండి రాము ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది రోగులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. రాము మాట్లాడుతూ అన్న ప్రసాదం ప్రతి బుధవారం హాస్పిటల్లో రోగులకు ఏర్పాటు చేస్తున్నామని అన్న ప్రసాద వితరణ ప్రారంభించి 100 వారాలు పూర్తయిందని అయ్యప్ప స్వామి దయతో భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తానని తెలిపారు.




# గ్రామ/వార్డు సభలను పకడ్బందీగా పెద్ద ఎత్తున నిర్వహించాలి

--- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 01 గాండీవం :**

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు మరియు వార్డు సభలను పకడ్బందీగా, పెద్ద ఎత్తున నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు మరియు జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలు/వార్డు సభల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయించిన షెడ్యూల్ మేరకు గ్రామసభలు/వార్డు సభలు నిర్వహించాలని, గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులను ఈ సమావేశాలకు ఆహ్వానించాలని తెలిపారు. ఈ సభలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రత్యేకంగా రైతు భరోసా, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను సభలో చదివి వినిపించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే జూన్ 2 నుండి ప్రారంభం కానున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని, ప్రభుత్వ పాఠశాలల




విద్యార్థులకు అల్పాహార పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విశయం కూడా ప్రజలకు వివరించాలని సూచించారు. సాంస్కృతిక కళాకారుల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలో గ్రామసభలు/వార్డు సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పాండు, జెడ్పీ సీఈవో జానకి రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ, స్టేషన్ రికార్డులను పరిశీలించారు.

ఇన్వెస్టిగేషన్‌లో వేగం పెంచి బాధితులకు సత్వర న్యాయం అందించాలి.

నేరాలు, ఆన్‌లైన్ మోసాల నివారణకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.

**సంగారెడ్డి జిల్లా,ప్రతినిధి,ఏప్రిల్ 01 గాండీవం :**

బుధవారం సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రతను పరిశీలించారు. వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను క్రమబద్ధంగా ఉంచాలని సూచించారు. స్టేషన్ రికార్డులు జనరల్ డైరీ, హిస్టరీ షీట్లు, పిటిషన్ రిజిస్టర్‌లను తనిఖీ చేస్తూ.. అన్ని రికార్డులు తాజా సమాచారం తో అప్డేట్‌గా ఉంచాలని అన్నారు. పెండింగ్ మరియు అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఉండాలని ఎస్. హెచ్. ఓ కు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం "అరైవ్ అలైవ్" వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, రోడ్డు నిర్మాణంలో లోపాలను, అధిక ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలనౌ గుర్తించి, ఎన్ హెచ్ ఎ ఐ తో చర్చించి, మరమత్తులు చేయించాలని అన్నారు తరచూ వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, నాకాబంది వంటి ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేయాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, కేడీలు, అనుమానితులపై ప్రత్యేక




నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. వ్యక్తిగత సమస్యలేమైనా ఉన్నట్లయితే సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# యం,నరసింహులు కి సన్మానం టీఎన్జీవోస్ భవన్లో సంగారెడ్డి

## పదవి విరమణ శుభాకాంక్షలు

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 01 గాండీవం :**

సంగారెడ్డి పట్టణంలోని టీఎన్జీవోస్ భవాని నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమంలో భరత్ సత్యనారాయణ రాష్ట్ర అధ్యక్షులు పెన్షనర్స్ అసోసియేషన్ సన్మాన సభలో డాక్టర్ రంగారెడ్డి డెమో వసంత్ రావు మాట్లాడుతూ టీఎన్జీవో నాయకుడు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మెడికల్ కాలేజ్ సంగారెడ్డి లో పనిచేస్తున్న ఎం. నరసింహులు కి అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు భగవంతుడు కల్పించాలని కోరుతూ అసోసియేషన్ ద్వారా అభినందనలు తెలిపారు.. సన్మాన కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ గుండయ్య మల్లికార్జున్ సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు ఉద్యోగులు పాల్గొన్నారు




# నా నియోజకవర్గంలో అక్రమాలు జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదు..

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 01 గాండీవం :**




సంగారెడ్డి మండలం కొత్లాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 294/2లో సుమారు 3 ఎకరాల 20 గుంటల అసైన్డ్ భూమి కేటాయింపుపై వివాదం చెలరేగింది. ఈ భూమిని టీజీఐఐసీ (టి జీ ఐ ఐ సి ) పేరుతో కుసుమ్ కుమార్ అనే వ్యక్తికి కేటాయించినట్లు సమాచారం వెలుగులోకి రావడంతో విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొండాపూర్ మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన రాజ్ మహమ్మద్ సమస్యను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృష్టికి తీసుకొచ్చారు. తక్షణమే యం యల్ ఏ స్పందించారు. బాధితుడు గత 50 సంవత్సరాలుగా ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, సరైన పరిహారం చెల్లించకుండా అధికారుల చర్యలు అన్యాయమని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, పోలీసుల సహకారంతో బాధితుడిని భయభ్రాంతులకు గురిచేస్తూ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని బెదిరించడం, సాగులో ఉన్న కంది పంటను ధ్వంసం చేయడం వంటి చర్యలు పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. రైతు జీవనాధారాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. గతంలో ఏ పి ఐ ఐ సి ద్వారా ఈ భూమిని ఇతరులకు కేటాయించే ప్రయత్నాలు జరిగాయని, ప్రస్తుతం టీజీఐఐసీ ద్వారా కుసుమ్ కుమార్‌కు కేటాయించినట్లు వస్తున్న సమాచారం అనుమానాలకు తావిస్తున్నదని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. మొత్తం వ్యవహారంలో పారదర్శకత లోపించిందని అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని అత్యంత గంభీరంగా పరిగణించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ కి లేఖ రాసి పూర్తి వివరాలు వెల్లడించారు. అక్రమ భూమి కేటాయింపుపై తక్షణ విచారణ జరిపి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, బాధిత రైతుకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా, భూమి స్వాధీనం, కేటాయింపుల విషయంలో చట్టబద్ధమైన విధానాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. బాధిత రైతుకు సరైన పరిహారం లేదా హక్కుల పరిరక్షణ చేయాలని కోరారు. "ప్రజల హక్కుల పరిరక్షణలో ఎప్పుడూ ముందుంటు , నియోజకవర్గంలో ఎవరికైనా అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు" అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.

# రుణ లక్ష్యాన్ని చేరుకుంటాం

- అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

- ఈనెల 8 వరకు దరఖాస్తులకు అవకాశం- ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమాచారి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 01 గాండీవం :**



ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు సేవలు, సబ్సిడీలు అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బీఎస్ రమాచారి తెలిపారు. ఈ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మీ సేవ ద్వారా పొందిన ఆదాయ ధృవీకరణ పత్రం వంటి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా కుల ధృవీకరణ పత్రం (తెలంగాణ రాష్ట్రానికి చెందినవారికి), రవాణా ఆధారిత పథకాల కోసం డ్రైవింగ్ లైసెన్స్, సోలార్ యూనిట్ ఏర్పాటు కోసం స్థలం రుజువు, పట్టాదారు పాస్ పుస్తకం, సదరం సర్టిఫికెట్ (దివ్యాంగులకు), పాన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ ఫోటోలను తప్పనిసరిగా జతపరచాలని సూచించారు. ఇవి కాకుండా, ఈవీ వాహనాల కింద ద్విచక్ర, త్రిచక్ర వాహనాల కొనుగోలుకు కూడా దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు. అలాగే ఫుడ్ గోదాం ఏర్పాటు కోసం కనీసం 10 గుంటల భూమి ఉండి, లేఅవుట్‌కు సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఏప్రిల్ 8, 2026గా నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ట్ఫ్రజూం:7/స్త్రశీఎ–ఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ లేదా ట్ఫ్రజూ:7/స్త్రంఎఎష్ట్రుజఱష్ట్రు.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అనంతరం, దరఖాస్తు ప్రతిని సంబంధిత పత్రాలతో కలిపి గ్రామీణ ప్రాంతాల వారు జిల్లా స్థాయి కార్యాలయాల్లో, పట్టణ ప్రాంతాల వారు మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# సంగారెడ్డి లోని బీవీఎం పాఠశాలలో ఏప్రిల్ 1 తేదీన విద్యార్థుల విద్యా విజయాలను కొనియాడుతూ గ్రాడ్యుయేషన్ డే మరియు ఐఐటి డే వేడుకలను ఘనంగా నిర్వహించారు...

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 01 గాండీవం :**



ఈ వేడుకకు ముఖ్య అతిథిగా డాక్టర్ కే రాజు గౌడ్ అతిథులు డి. అంజయ్య (మాజీ మండలి విద్యాశాఖ అధికారి) మరియు పాఠశాల డైరెక్టర్ పూసల లింగా గౌడ్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా డాక్టర్ కే రాజుగారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా ఐఐటి వంటి ప్రతిష్టాత్మక లక్ష్యాలను చేరుకోవడానికి క్రమశిక్షణతో కృషి చేయాలని పిలుపునిచ్చారు... అతిథులు, డి.అంజయ్య విద్యార్థులు చిన్నతనం నుండే ఐఐటి వంటి ప్రతిష్టాత్మక పరీక్షలకు సిద్ధం కావాలని వారు సూచించారు... కేవలం మార్కుల కోసమే కాకుండా సబ్జెక్టు పై లోతైన అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ఐఐటి దిశగా ప్రోత్సహిస్తున్న బీవీఎం పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.. పాఠశాల డైరెక్టర్ లింగా గౌడ్ ఐఐటి ఫౌండేషన్ కోర్సులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు...మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక విద్య పై పట్టు సాధించాల్సిన అవసరాన్ని డైరెక్టర్ వివరించారు...ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గారు, శ్రీవాణి, కవిత అనుష్మ, పద్మ సుజాత, మానస, భువనేశ్వరి మరియు ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# భగవద్గీత పోటీలో ద్వితీయ స్థానం సాధించిన రిశ్విక్

--అభినందించి, బహుమతి అందించిన ఇస్కాన్ ప్రతినిధులు

**గోదావరిఖని ఏప్రిల్ 01 గాండీవం**

అంతర్జాతీయ సంస్థ ఇస్కాన్ ఇటీవల నిర్వహించిన ప్రపంచ స్థాయి 'భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్'లో కృష్ణవేణి స్కూల్ విద్యార్థి రాకం రిశ్విక్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించి ప్రశంసలందుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. గత ఫిబ్రవరి 3న ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ 'భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్' పోటీలో జిల్లా వ్యాప్తంగా వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా.. ఈ పరీక్షలో 95 శాతం కంటే అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జూమ్ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించి జిల్లా స్థాయి ప్రతిభావంతులను ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో గోదావరిఖని తిలక్ నగర్‌కు చెందిన రాకం కిరణ్-శ్వేత దంపతుల కుమారుడు, కృష్ణవేణి స్కూల్స్‌లో 8వ తరగతి చదువుతున్న రాకం రిశ్విక్ జిల్లా స్థాయి సెకండ్ టాపర్‌గా నిలిచి తన ప్రతిభను చాటాడు. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఇస్కాన్ సంస్థ ప్రతినిధి ప్రేమ్ రాజ్ చైతన్య, రిశ్విక్‌కు బహుమతిగా సైకిల్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. భగవద్గీత, భారతీయ సంస్కృతి గొప్ప తనాన్ని భావి తరాలకు తెలిపేందుకు తాము నిర్వహిస్తున్న ఈ పోటీలో రిశ్విక్ అసమాన ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పోటీలో ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గోదావరిఖనికి మంచి పేరు తీసుకొచ్చిన



రిశ్విక్‌ను అభినందించారు. విద్యార్థి విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. రిశ్విక్ సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇంకా ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మంజులా శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, క్యాంపస్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వం తరపున సాయం అందించిన

## సీఎం రేవంత్ రెడ్డి ..

**తెలంగాణ ఏప్రిల్ 1 గాండీవం**

కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థికసాయంతో పాటు అతని కుమారుడు వేణుమాధవ్ కు హోం గార్డు ఉద్యోగ నియామకపత్రం అందజేసిన సీఎం.ట్యాంక్ బండ్ పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివ... ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి చేరిన ట్యాంక్ బండ్ శివ దీన పరిస్థితి.ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న ట్యాంక్ బండ్ శివ. ట్యాంక్ బండ్ శివకు అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించిన సీఎం ఉపాధి కోసం ట్యాంక్ బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని కోరిన ట్యాంక్ బండ్ శివ ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన సీఎం.శివ కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం సీఎం చేతులమీదుగా సాయం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ట్యాంక్ బండ్ శివ, కుటుంబసభ్యులు.



# నేడే దమ్మపేట గ్రామసభ

ప్రజల పాల్గొనికతో గ్రామాభివృద్ధికి దారితీసే కీలక సమావేశం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గాండీవం ఏప్రిల్ 01**



దమ్మపేట మండలం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 2వ తేదీన గ్రామసభలు నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దమ్మపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభను గురువారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ గ్రామసభను మర్రి భక్తాంజనేయ స్వామి ఆలయం పక్కన గల పంచాయతీ స్థలంలో సర్పంచ్ పగడాల రమాదేవి అధ్యక్షతన నిర్వహించనున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, గ్రామంలో జరుగుతున్న పనుల సమీక్ష వంటి అంశాలపై సమావేశంలో చర్చించనున్నారు. గ్రామసభలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజల అభిప్రాయాలను స్వీకరించనున్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలు, సూచనలు నేరుగా అధికారులకు తెలియజేసుకునే వేదికగా ఈ సమావేశం నిలుస్తుందని పేర్కొన్నారు. అందువల్ల గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరై గ్రామసభను విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శి బండి అనంత కుమార్ కోరారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనడం అవసరమని ఆయన అన్నారు.

# వివిధ శుభకార్యాలలో పాల్గొన్నా

## పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు

**నారాయణఖేడ్ ఏప్రిల్ 01 గాండీవం**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కార్యకర్తల ఆహ్వానం మేరకు పలు శుభకార్యాలలో పాల్గొన్నా పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు వారితో పాటు దిగంబర్ రెడ్డి, సిద్ధా రెడ్డి, ప్రతాపరెడ్డి, సర్పంచ్లు,శివరాజ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగారెడ్డి గోపాల్ రెడ్డి, నర్సింలు వార్డు సభ్యులు, అశోక్ రెడ్డి, భూపాల్ గౌడ్, సాయి రెడ్డి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



# బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్316 వర్ధంతిని ప్రతి గ్రామంలో జరపండి.

**సంగారెడ్డి జిల్లా,ప్రతినిధి,ఏప్రిల్ 01 గాండీవం :**



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనండి..2/4/2026 గురువారం నాడు ఉదయము 9 గంటలకు సంగారెడ్డిలో కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న ఉన్న బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి కార్యక్రమం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుంది. కనుక ఇట్టి కార్యక్రమాన్ని మన గౌడ ప్రజాప్రతినిధులందరూ, గౌడ సోదరులు, కల్లుగీత కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీతకార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నము.ఎన్ ఆశన్న గౌడ్ జిల్లా అధ్యక్షులు.ఎస్ రమేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి జంగన్న గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, పోలీస్ కళాజాతి ప్రదర్శన

**కేసముద్రం ఏప్రిల్ 01 గాండీవం:**

కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రంలో కేసముద్రం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాతి ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా విలేజ్ కేసముద్రం ప్రజలకు మూఢనమ్మకాలు, మహిళలపై అత్యాచారాలు, వేధింపులు,డయల్ 100, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా కేసముద్రం, రెండవ ఎస్సై నరేష్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరు తప్పనిసరిగా,సిసి కెమెరాలు,హెల్మెట్ ధరించాలి,సైబర్ నేరాలు, గంజాయి,ఆన్లైన్ గేమింగ్, మహిళలు,చిన్నారుల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు.అపరిచిత వ్యక్తులు,అనుమానిత వ్యక్తులు కనిపిస్తే డయల్ 100 కు సమాచారం ఇచ్చి సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్ర విలేజ్ వార్డు కౌన్సిలేర్స్ వేముల భారతి శ్రీనివాస్, కనుకుల సుభద్ర రాంబాబు, కానిస్టేబుల్,మహేందర్, హాలీమ్,కళాజాతి బృంద సభ్యులు,వడ్లకొండ సతీష్, మాదాసు తిరుపతి,మచ్చ పృథ్వీరాజ్, మంద ప్రవీణ్, అధిక సంఖ్యలో గ్రామ ప్రజల పాల్గొన్నారు.



# కొమురవెల్లి మల్లన్న ఆలయానికి స్థలదానం భక్తుల విరాళాలతో నిర్మాణం ప్రారంభం

**గాండీవం న్యూస్ ఏప్రిల్0-1**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలం కొనసముందర్ గ్రామంలో కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన దాత జై.డి. శ్రీనివాస్ తన స్వంత భూమిని ఆలయ నిర్మాణానికి విరాళంగా అందజేసి ఆదర్శంగా నిలిచారు.ఆయన ఆధ్వర్యంలో బుధవారం ఉదయం అనుదీప్ శర్మ,సుధాకర్ శర్మ, ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,భక్తులు,పెద్ద సంఖ్యలో హాజరై మల్లన్న స్వామిని ప్రార్థించారు.ఆలయ నిర్మాణం భక్తుల విరాళాలతో చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించేందుకు, భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం కల్పించేందుకు ఈ ఆలయం నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.స్థలదాత జె.డి.శ్రీనివాస్ మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధి,భక్తుల ఆధ్యాత్మిక అభిరుచులను దృష్టిలో పెట్టుకొని ఈ భూమిని ఆలయ నిర్మాణానికి సమర్పించడం ఆనందంగా ఉంది.ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించి ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని,కోరారు.గ్రామ ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమవంతు విరాళాలు అందించేందుకు ముందుకు రావాలని. త్వరలోనే ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్వాహకులు లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ ఏప్రిల్ 01 గాండీవం**



నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం రాపర్తి గ్రామానికి చెందిన నీరుడి రత్నం గారి నూతన గృహప్రవేశ కార్యక్రమం మరియు వారి కుమారుల నూతన వస్త్రాధారణ కార్యక్రమాలకు హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ సర్పంచ్ శ్యామ్ మాజీ ఉపసర్పంచ్ అంజయ్య, లక్ష్మయ్య, శీను, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

# ఎచ్ పి వి, వ్యాక్సిన్ పై అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన

## మంత్రి దామోదర్ రాజనర్సింహ.

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్ 01 గాండీవం :**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని తన నివాసంలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ( ఏ ఏ ఫ్ ఏ ) ఆధ్వర్యంలో ఎచ్ పి వి వ్యాక్సిన్ పై సోషల్ మీడియా, వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహించటానికి రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రముఖ నటుడు అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ చేస్తున్న సామాజిక కార్యక్రమాలను అభినందించారు.గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లకు కారణమయ్యే హ్యూమన్ పాపిల్లోమా వైరస్ రకాల నుండి రక్షణ కల్పించే సురక్షితమైన, అత్యంత ప్రభావవంతమైన, దీర్ఘకాలిక రక్షణ కోసం ప్రభుత్వం ఎచ్ పి వి, వ్యాక్సిన్ ను ఉచితంగా అందిస్తున్నామన్నారు.ఈ వ్యాక్సిన్ ను బాల బాలికలు తప్పనిసరిగా వేసుకోవాలని మంత్రి సూచించారు. ఎచ్ పి వి, వ్యాక్సిన్ ను రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచామన్నారు.ఈ వ్యాక్సిన్ ను 9 నుండి 14 సంవత్సరాల వయసు గల బాల బాలికలు తప్పనిసరిగా వేసుకునేలా వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు.





# యడ్లపాడులో బైక్ దొంగ అరెస్ట్.....

## ఏడు మోటార్ సైకిళ్లు స్వాధీనం..

**తెలంగాణ ఏప్రిల్ 1 గాండీవం**

ఎడ్లపాడు: పలు మోటార్ సైకిళ్లు దొంగతనాలకు పాల్పడిన పాత నేరస్థుడిని యడ్లపాడు పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు.అతని వద్ద నుంచి సుమారు 3 లక్షల రూపాయల విలువైన ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.శిక్షణ డీఎస్పీ జయకృష్ణ ఆదేశాల మేరకు యడ్లపాడు ఎస్ఐ శివరామకృష్ణ మరియు సిబ్బంది మంగళవారం ఉదయం తనిఖీలు చేపట్టారు.మండల పరిధిలోని ఎన్‌ఎస్‌ఎల్ టెక్స్‌టైల్స్ సమీపంలోని సర్వీస్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా తిరిగిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.హోండా సిబి యూనికాన్ (ఏపీ39యూ3500) మోటార్ సైకిల్ మీద ఉన్న అతను విచారణలో నిజాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు తాడికొండ మండలం పాములపాడు గ్రామానికి చెందిన గుడిమెట్ల సాగర్ బాబు (33). అతనిపై తాడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీట్ ఉంది.తనిఖీ సమయంలో మరో దొంగతనం చేయాలనే ఉద్దేశంతో ఉన్నాడని అంగీకరించాడు.

**స్వాధీనమైన వాహనాలు..**

మూడు హోండా యూనికాన్ బైక్‌లుఒక హీరో హెఫ్ డీలక్స్ఒక హోండా షైన్ఒక టీవీఎస్ ఎక్సెల్ఒక హీరో హోండా స్ప్లెండర్ ప్లస్వీటి మొత్తం విలువ రూ. 3,00,000 పైబడి ఉంటుందని పోలీసులు అంచనా.ఈ సందర్భంగా శిక్షణ డీఎస్పీ జయకృష్ణ మాట్లాడుతూ, వాహనదారులు తమ వాహనాల భద్రతలో అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పదులను చూస్తే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ప్రజలకు సూచించారు.ప్రస్తుతం నిందితుడిపై యడ్లపాడు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 49/2026, ఖ/ం 303(2) బి.ఎన్.ఎస్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించమని తెలిపారు.



# భారత మాజీ ప్రధానీ, భారతరత్న పీవీ నరసింహారావు కుమార్తె.ఎమ్మెల్సీ వాణి దేవి 75వ, జన్మదిన వేడుకలు.

పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన.బీ. ఆర్. ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కంటస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు

**సిద్దిపేట జిల్లా గాండీవం దినపత్రిక ఏప్రిల్ 01,**

(హుస్నాబాద్ నియోజకవర్గం / కోహెడ మండలం ) భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు కుమార్తె, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సురభి వాణి దేవి 75వ, జన్మదిన వేడుకలు భారత రాష్ట్ర సమితి పార్టీ(బీ. ఆర్. ఎస్ ) సీనియర్ నాయకులు, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోహెడ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు,చిన్నారులకు హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...దేశ ప్రధానిగా పీవీ నరసింహారావు ఉన్నా సమయంలో 43దేశాలు పర్యటన చేసి తండ్రికీ సలహాదారులుగా ఉంది. ఉత్తమ విద్యావేత్తలుగా పెద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను గొప్ప డాక్టర్,కలెక్టర్స,ఇంజనీర్స గా తీర్చిదిద్దిన గొప్ప సంఘసంస్కర్త గా ప్రఖ్యాతలు పొందారు. భవిష్యత్ లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి ప్రజాశ్రేయస్సుకై పని చేయాలని, నిండు నూరేళ్లు జీవించాలని ఆ భగవంతుణ్ణి వేడుకున్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి, ఆయా రాగుల స్వర్ణలత,గర్భిణీ స్త్రీ లు,మహిళాలు చిన్నారులు అక్షర, హనీ, రిషిత, వర్షిత్ తేజ, శ్రీమాన్, స్వాతి, సోనియా తదితరులు పాల్గొన్నారు.



## యూట్యూబర్ వైష్ణవి కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శ..

**తెలంగాణ ఏప్రిల్ 1 గాండీవం**

కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలో భర్త చేతిలో హత్యకు గురైన యూట్యూబర్ వైష్ణవి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జీవన్ రెడ్డి గారు పరామర్శించారు..వైష్ణవి హత్య కేసు వివరాలను డీఎస్పీ కి ఫోన్ చేసి తెలుసుకున్నారు. వైష్ణవి ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు



## తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో చిరు సత్కారం

**8 ఇంక్లైన్ కాలనీ,ఏప్రిల్ 01,గాండీవం**

ఓసిపి 3-ఎస్‌డడి సెక్షన్ లో పదవి విరమణ సందర్భంగా పి.శ్రీనివాస్ యాక్టింగ్ ఫోర్ మెన్ 40సంవత్సరాల 4నెలల సర్వీస్ పూర్తి చేసుకున్న సందర్భంగా టిబిజికె ఎస్ ఎస్ డ డి పిట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్,గెల్లు సదయ్య,కొప్పుల శ్రీనాథ్,ఏ.లింగా రెడ్డి,ననువాల రాకేష్ కుమార్,రాజ మౌళి,వి.అశోక్, వి.రాజేష్,మంత్రి రవీందర్,బంగారి వెంకటేశ్వర్లు, ఎస్.బాలరాజు, వి.సురేష్, కే.విజయ్ భాస్కర్,ఈ.రాజ శేఖర్,ఎన్.వి.రావు,దాతూ శ్రీనివాస్,యూ.నరేష్, పొన్నం రాజశేఖర్,కలవేణి వెంకటేష్,మామిడి వెంకటేష్,దుర్శెట్టి రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.




## కోనసముందర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభకు సన్నాహాలు

**గాండీవం న్యూస్ ఏప్రిల్ 0-1**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలం కొనసముందర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహణకు సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సర్పంచ్ బెజ్జారం రాకేష్,ఉప సర్పంచ్ బలే రావ్ శంకర్,వార్డు సభ్యులు, గ్రామస్థాయి శాఖల ఉద్యోగులు,పంచాయతీ కార్యదర్శి,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.రేపు జరగబోయే గ్రామసభను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు,ప్రజల సమస్యల పరిష్కారం,ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.గ్రామసభలో ప్రజల భాగస్వామ్యం పెంచడం,ప్రతి ఒక్కరి అభిప్రాయాలను వినడం,ప్రాధాన్య సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు రూపొందించడం ముఖ్యమని సూచించారు.అలాగే,గ్రామసభ నిర్వహణలో అనుసరించాల్సిన విధానాలు,కార్యాచరణపై సంబంధిత అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు అందించారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను తెలియజేయాలని, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సదాశివ్ పాల్గొన్నారు.



## దమ్మపేటలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామివారి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గాండీవం ఏప్రిల్ 1**

దమ్మపేట గ్రామంలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప (ధర్మశాస్త్ర) స్వామివారి జన్మదినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం భక్త జన సందోహంతో కళకళలాడింది. ప్రతిరోజూ నిర్వహించే నిత్య కైంకర్యాలకు తోడు, ఈ రోజు ప్రత్యేక పూజలు, అర్చనలు, వేద పండితుల చేత వేద గోశాల అష్టోత్తరాలు నిర్వహించడం విశేషం. ఉదయం వేళ స్వామివారికి అభిషేకాలు, అలంకరణలు ఘనంగా నిర్వహించగా, అనంతరం నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయం అంతటా భక్తి గీతాలు, మంత్రోచ్చారణల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, మాజీ ఉప సర్పంచ్ ధారా యుగంధర్, కిషోర్, జంగాల సర్వేశ్వరరావు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వారు స్వామివారి అన్నదాన కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. గ్రామ ప్రజల సహకారంతో వేడుకలు విజయవంతంగా నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని కోరుకుంటూ, గ్రామంలో శాంతి, సమృద్ధి నెలకొనాలని ప్రార్థించారు.



# ఆర్ జీవన్ ఐదవ ఓపెన్ కాస్ట్ బొగ్గు ఉత్పత్తిలో బొగురవాణాలలో రికార్డు నెలకొల్పడం ఎంతో గర్వకారణం





**ఇట్టి రికార్డ్ ను సాధించిన ఐదవ ఓపెన్ కాస్ట్ అధికారులను యూనియన్ నాయకులను సూపర్వైజర్లను కార్మికులను అభినందించారు**

**అభినందించి మిఠాయి, బహుమతులు అందజేసినఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి లలిత కుమార్**

**గోదావరిఖని ఏప్రిల్ 01 గాండీవం**

ఆర్.జి-వన్ ఓసి.5 ప్రాజెక్ట్ నందు ఉద్యోగులు అత్యుత్తమ పనితీరుతో నిర్దేశించిన ఈ ఆర్థిక సంవత్సరం వార్షిక ఉత్పత్తి ఉత్పాదక లక్ష్యా సాధనలో కేటాయించిన లక్ష్యం 32,00,000 లక్ష్యల టన్నులు మరియు బొగ్గు రవాణాకు కేటాయించిన 33,39,798 లక్షల టన్నులకు గాను అదనంగా 34,09,365 లక్షల టన్నుల అత్యధిక రవాణా రికార్డును నెలకొల్పినట్లు సాధించడం జరిగినదని విశేషమన్నారు. ఇట్టి రికార్డును నెలకొల్పిన సందర్భంగా అర్జీ.1 జియం శ్రీ డీ లలిత్ కుమార్ జిడికే ఓసి.5 ప్రాజెక్ట్ సందర్శించి ఉద్యోగులను, సూపర్వైజర్లను మరియు అధికారులను, యునియన్ ప్రతినిధులను అభినందించి ఈ విజయానికి కారణమైన వారికి బహుమతులు అందజేసి అందరికి మిటాయిలు పంచిపెట్టారు. ఈ విజయానికి కారణమైన సింగరేణి డైరెక్టర్స్ మరియు చైర్మన్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఇది అందరి సమిష్టి కృషితో అత్యుత్తమ పనితీరుతో పరస్పర సహకారం, సమన్వయం, క్రమశిక్షణ మరియు అంకితభావంతోనే ఈ రికార్డు సాధ్యమయిందని జియం ప్రశంసించారు.ఈ అద్భుత విజయాలు ఆర్.జి.వన్ ఏరియాకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు ఈ విజయాలు స్ఫూర్తినిస్తాయని తెలిపారు. ఇదే విధంగా వచ్చే ఆర్థిక సంవత్సారానికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను కూడా ఇదే స్ఫూర్తితో అధిగమించాలని జియం తెలిపారు. ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీను, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.రమేష్, ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.రమేష్, స్టాటుటరి మేనేజర్ రమేష్ బాబు, మేనేజర్ అనిల్ గబాలే, డిజియం క్వాలిటీ బ్రహ్మాజీ, సియంవోఎఐ ఆర్.జి.1 ఉపాధ్యక్షులు పెరుమాండ్ల శ్రీనివాస్, సీనియర్ సర్వే అధికారి దీటి చంద్రమౌళి, గని క్వాలిటీ ఇంచార్జ్ ఏ.రవి, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ్ ఆర్ మహేష్, ఎఐటియుసి ఫిట్ సెక్రటరి గుర్రం ప్రభుదాస్, పీసీ పటేల్ కాంట్రాక్ట్ మేనేజర్ గౌరంగ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలను ఎస్సై జి అనిల్ రెడ్డి పరామర్శ

**గాండీవం న్యూస్ ఏప్రిల్ 0-1**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఎస్సై జి. అనిల్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లిన ఎస్సై వారి సమస్యలను, కష్టాలను తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు.పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తమ పక్షాన నిలుస్తుందని హామీ ఇచ్చారు.అలాగే రోడ్డు భద్రతపై అవగాహన పెంపు అత్యంత అవసరమని పేర్కొంటూ,ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి ప్రమాదాలను నివారించాలని సూచించారు.



**విధులకు సరిగ్గా రని హాస్టల్ వార్డెన్ల పై చర్యలు తీసుకోవలని కలెక్టర్ ఆఫీసులో కుర్చిలకే పరిమితం అవుతున్న జిల్లా వెల్ఫార్స్ పై తుంగలో తొక్కేస్తున్న మెనూ, అడిగితే విద్యార్థుల పై కన్నెర్ర చేస్తున్న వార్డెన్లు పై చర్యలు తీసుకోవాలి**

## యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు

**మెదక్ జిల్లా:- గాండీవం తెలుగు దినపత్రిక**



మెదక్ జిల్లాలో హాస్టల్ల ఏప్రిల్ తేదీ:-1/4/26 సమస్యలు పరిష్కారం చూపే దిశగా అధికారులు చూడటం లేదనీ యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు ప్రకటన ద్వారా తెలియజేస్తూ జగన్ మాట్లాడుతూ..... మెదక్ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, వేలపర్స్ తమ కూర్చిలకే పరిమితం అవుతున్నరని జిల్లా కలెక్టర్ వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మండల ప్రాంతంలో వున్న హాస్టల్లో వార్డెన్లు విధులకు సరిగ్గా రావడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు, హాస్టల్ అనేది పేద మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఒక ఆశ్రమం, అలాంటి చోట వార్డెన్లు సమయానికి రాకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, కొన్ని హాస్టల్లో దోమ తెరలు లేవని, కిటికీలు, లేక అట్టలతో సరిపెట్టుకుంటున్నారని అన్నారు. బాత్రూమ్లు కంప్పు కొడుతున్నాయని విద్యార్థులకు సాయంత్రం ఇచ్చే స్నాక్స్ మేను ప్రకారం ఇవ్వకుండా బిస్కెట్ తో సరి పెడుతున్నారని అన్నారు జిల్లాలో ఏ హాస్టల్లో చూసిన ఇదే పరిస్థితి వుందని ఇంత వరకు స్పెషల్ జిల్లా ఆఫీసర్ పర్యవేక్షణ లేదనీ దీని వలన హాస్టల్ వర్డెన్లకు ఇష్ట రాజ్యాం అయిపోయిందని కావున జిల్లా కలెక్టర్ ఉన్నంత అధికారుల పై చర్యలు తీసుకోవలని లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో పాదాచారుడు మృతి

## గున్నేపల్లి వద్ద విషాద ఘటన

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గాండీవం ఏప్రిల్ 01,**

దమ్మపేట మండలం, రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన విషాదకర ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు మరియు స్థానికుల వివరాల ప్రకారం, జనగాం జిల్లా తరిగొప్పుల మండలానికి చెందిన లారీ డ్రైవర్ చిలువేరు రమేష్ (32), హైదరాబాద్ లోని సింధు పార్సెల్ సర్వీస్‌కు చెందిన లారీని నడుపుతూ జంగారెడ్డిగూడెం వైపు బయలుదేరాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో దమ్మపేట మండలం పరిధిలోని గున్నేపల్లి గ్రామ శివారులో లారీ టైర్ పంచర్ అయింది. దీంతో లారీని రోడ్డుపక్కన నిలిపి, సమీపంలో పంచర్ షాప్ కోసం రమేష్ నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఇదే సమయంలో సత్తుపల్లి నుండి మొద్దులగూడెం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు -- బూరుగు వంశి, నారం నాగరాజు -- అతడిని గమనించకపోవడంతో వేగంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రమేష్ తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే రక్తస్రావం ఎక్కువగా జరిగింది. అలాగే బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులకు కూడా తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, గాయపడిన వారిని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అయితే రమేష్ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై పార్సెల్ సర్వీస్ అశ్వరావుపేట ఏజెంట్ మౌలాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన పరిస్థితులపై పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోంది. ఈ సంఘటనతో మృతుడి కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. స్థానికులు రోడ్డు భద్రతపై మరింత జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఈనెల 5న రామగుండం సింగరేణి ఏరియా హాస్పిటల్ నందు నిఖిల్ హాస్పిటల్ ద్వారా సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు

**ఈ మెడికల్ క్యాంపును అందరూ సద్వినియోగం చేసుకోండి**

**అర్జీ వన్ జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్**

**గోదావరిఖని ఏప్రిల్ 01 గాండీవం**



సింగరేణి ముఖ్య వైద్యాధికారి సూచనల మేరకు, 05. ఏప్రిల్ 2026 ఆదివారము రోజున ఏరియా హాస్పిటల్, రామగుండము వన్ నందు సూపర్ స్పెషాలిటి మెడికల్ క్యాంపు నిర్వహించబడుచున్నది. నిఖిల్ హాస్పిటల్, హైదరాబాద్ నుండి కార్డియాలజీ, న్యూరాలజీ విభాగాలకి సంబంధించిన సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్స్ ఈ క్యాంపునకు రావడం జరుగుచున్నది. సూపర్ స్పెషాలిటీ క్యాంపు కొరకు రిజిస్ట్రేషన్ 01 ఏప్రిల్.2026 నుండి ఏరియా హాస్పిటల్, రామగుండం నందు ప్రారంభమగును.ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొన్న వారు మాత్రమే సూపర్ స్పెషాలిటి క్యాంపు నందు అనుమతించబడతారు.కావున తేది: తేది:05.04.2026 ఆదివారము రోజున ఏరియా హాస్పిటల్, రామగుండము నందు జరుగుచున్న సూపర్ స్పెషాలిటి వైద్య శిభిరంలో పాల్గొని ఇట్టి అవకాశం సద్వినియోగించుకొనగలరని తెలియజేయనైనది రామగుండం ఏరియా.1,2,3 మరియు ~~~ ఏరియాలలో పనిచేయుచున్న అధికారులు మరియు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు,సిపిఆర్ఎంఎస్ బి ఈ, సి పి ఆర్ ఎం ఎస్ బిఎన్ ఈ కలిగిన రిటైర్డ్ ఉద్యోగులు మరియు వారి భార్య/భర్తలు అన్ని గనులు, ఓసిపిలు మరియు వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేయు అధికారులు మరియు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు.

## పలువురు కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ ఏప్రిల్ 01 గాండీవం**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన మైనుద్దీన్ గారి భార్య మరియు మాసన్ పల్లి మాజీ సర్పంచ్ కృష్ణా గౌడ్ గారి తల్లి మరియు కుమ్మరి లచ్చవ్వ మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్ మాజీ ఆత్మ చైర్మన్ దిలీప్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, సర్పంచ్ సాయిలు, నాయకులు జనార్ధన్ సార్, పోచయ్య, ఆగంగౌడ్, అంజిరెడ్డి, కుమార్ జనార్ధన్, అంబయ్య, స్వామిదాస్, బాలరాజు తదితరులు ఉన్నారు.



## కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ ఏప్రిల్ 01 గాండీవం**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం రాపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణమూర్తి గారి చేతికి గాయం అయిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ సర్పంచ్ శ్యామ్ మాజీ ఉపసర్పంచ్ అంజయ్య, లక్ష్మయ్య, శీను, ప్రశాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.



# బిజెపి కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి..

## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన..

**కేసముద్రం,ఏప్రిల్ 01, గాండీవం:**

కేసముద్రం మండల కేంద్రంలోని కలువల గ్రామంలో సిఐటియు బిల్డింగ్ రంగం,వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలని అన్నారు.బ్రిటిష్ కాలంలో కార్మికులు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను హరించే విధంగా బిజెపి మోడీ ప్రభుత్వం అవలంబిస్తుందని,కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని,12 గంటల పని దినాన్ని 8 మీది గంటలకు కొనసాగించాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయవద్దని,నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధాంగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనం నెలకు ఇరవై ఆరవ వేల రూపాయలు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కార్డు కలిగిన కార్మికులకు టెస్టులు చేయడం వల్ల కార్మికుల నిధులను వృధా చేయడమే తప్ప కార్మికులు ఎలాంటి ఉపయోగం లేదని టెస్టులను తక్షణమే రద్దు అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించడం సరికాదని,ఇతర



సంస్థలకు మళ్లించిన నిధులను భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో జమ చేయాలని,సంక్షేమ బోర్డు లో పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం,సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న,రైతు సంఘం జిల్లా నాయకులు బొబ్బాల యాకూబ్ రెడ్డి,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మోడేం వెంకటేశ్వర్లు, ఏదునూరి శ్రీనివాస్,చెక్కల కట్టయ్య,ఉప్పలయ్య,వెంకన్న వెంకటస్వామి,కూనం మల్లేశం తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాయపట్నం స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభం

**ధర్మపురి ప్రతినిధి ఏప్రిల్ 01, గాండివం :**

ధర్మపురి మండలం లోని రాయపట్నం గ్రామంలో గల యం పి యూ పి యస్ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభించినారు అందులో భాగంగా సర్పంచ్ రాందేని మొగిలి , ఉప సర్పంచ్ చిలుక రామన్న , వార్డ్ సభ్యులు బాలే గురువయ్య, గొల్ల అంజన్న,బియ్యాల వినోద్,ప్రశాంత్,ముక్కెర ప్రశాంత్ ,అప్పని లక్ష్మణ్ గారు.స్కూల్ యాజమాన్యం.గ్రామ పెద్దలు తనుగుల తిరుపతి,ముక్కెర కుమార్, ముక్కెర అంజన్న,ముక్కెర అంజి గొర్ల సురేష్ నలిమెల శ్రీను గ.స్కూల్ యజమాన్యం గ్రామస్తులు. పాల్గొన్నారు



# ఐ టి రిటర్న్లు దాఖలు చేసేవారి రేషన్ కార్డులు రద్దు!

**హైదరాబాద్, ప్రతినిధి,ఏప్రిల్ 01 గాండీవం :**

తెలంగాణలోని రేషన్ కార్డు దారుల్లో కొత్త భయం పట్టుకుంది. ఐటీ రిటర్న్లు దాఖలు చేసేవారి కార్డు రద్దవుతుందనే ప్రచారం ఆందోళన కలిగిస్తోంది.ఐటీ రిటర్న్లు దాఖలు చేసిన వారిపై జీపీవో లు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతున్నారు.వారి నుంచి డిక్లరేషన్ తీసుకుంటున్నారు. చాలామంది ఆదాయంతో సంబంధం లేకుండా పర్సనల్, హోమ్ లోన్ల కోసం, ఏదైనా పరిహారం పొందడం, ఆస్తుల అమ్మకం వంటి విషయాల్లో ఐ టి ర్, ఫైల్ చేస్తుంటారు.రేషన్ కార్డు ప్రభుత్వ పథకాలకు ప్రామాణికం కావడంతో తమ కార్డు రద్దవుతుందనే ఆందోళనలో ఉన్నారు. దీనిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.



# పౌరుల హక్కులను పరిరక్షించడంలో న్యాయవాదుల పాత్ర కీలకం

-న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకువచ్చిన ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు

-దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, ఏప్రిల్ 1 గాండీవం:**




పౌరుల హక్కులను పరిరక్షించడంలో న్యాయవాదుల పాత్ర చాలా కీలకమని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు.రాష్ట్ర ఏర్పాటులో కూడా వారి పాత్ర మరువలేనిదన్నారు. ఆనాడు రంగారెడ్డి కోర్టులో నేను న్యాయవాదిగా పనిచేస్తున్నప్పుడు ఇతర లాయర్లతో కలిసి తెలంగాణ ఉద్యమంలో తాను పాల్గొన్నారు. స్వరాష్ట్రంలో న్యాయవాదులకు తగిన న్యాయం చేకూరుతుందని ఆశిస్తే గత ప్రభుత్వం వారి సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని ఎమ్మెల్యే జిఎంఆర్ విమర్శించారు. మీ రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తానని అప్పట్లో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు చట్టం తీసుకురావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గం సభ్యులందరికీ న్యాయవాదుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే జీఎంఆర్ అన్నారు.

# బైనపల్లి గ్రామంలో వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు

**(జోగులాంబ గద్వాల జిల్లా గాంధీవం దినపత్రిక ఏప్రిల్ 1)**

అలంపూర్ నియోజకవర్గశీ అయిజ మండలం బైనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కురువ రామేశ్వరమ్మ కురువ పెద్ద ఉసేని ఆహ్వానం మేరకు నేడు బైనపల్లి గ్రామంలో శ్రీ రామాంజనేయ స్వామి ఆలయం నందు కురువ పెద్ద ఉసేని కుమారుడు కే బుడ్డప్ప వెడ్స్ పవిత్ర వారి వివాహానికి హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించిన ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు , బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,



# శ్రీ కృష్ణ మందిరం ప్రారంభం వేడుక కార్యక్రమంలో పాల్గొన్నా

## పట్లోళ్ళ సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు

**నారాయణఖేడ్ ఏప్రిల్ 01 గాండీవం**

నారాయణఖేడ్ మండలం ఆకుల లింగాపూర్ గ్రామ సర్పంచ్ రుక్మిణి హనుమండ్లు గారి ఆహ్వానం మేరకు శ్రీ కృష్ణ మందిరం ప్రారంభ వేడుకలో పాల్గొని గ్రామస్తులకు విగ్రహం దాత కుమ్మరి ప్రభాకర్ గారికి భక్తులకు శుభాకాంక్షలు తెలియజేసి అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్నా పట్లోళ్ళ సుధాకర్ రెడ్డి వారి సతీమణి సంధ్య రెడ్డి గార్లకు గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. గ్రామం అభివృద్ధికి సహాయసహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఠాధిపతి విఠల్ దాస్ మహారాజ్. సర్పంచ్ లు దిగంబర్ రెడ్డి. సంజీవ్. సంగన్న మరియు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివరాజ్. మాజీ ఎంపీటీసీ నారాయణ.మఠం అనిల్ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి వయోవృద్ధుల ఆశ్రమం నిర్మాణ పనులను పరిశీలించారు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 01 గాండీవం :**

ఈరోజు ఉదయం జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి వయోవృద్ధుల ఆశ్రమం నిర్మాణ పనులను పరిశీలించారు అదేవిధంగా బాల రక్షాభవన్ ,సఖి కేంద్రం, పిల్లల సంక్షేమ కేంద్రం, ప్రానామ్ డే కేర్ సెంటర్, శిశు గృహ, శ్రావణ గ్రంథాలయం సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినారు అధికారులతో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు జిల్లా సంక్షేమ అధికారి కే లలిత కుమారి మహిళా, శిశు ,దివ్యాంగులు, మరియు వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్స్ శాఖ సంగారెడ్డి జిల్లా.




# గుత్ప లో చలివేంద్రం ప్రారంభం

**ఆలూర్ ఏప్రిల్ 1 గాండివం**

ఆలూర్ మండలం లోని గుత్ప గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రంను ఎంపీడీఓ గంగాధర్, సర్పంచ్ కొంద్ర కమల దశరథ్ ప్రారంభించారు. వేసవి కాలంలో గ్రామ ప్రజల తాగునీటి తపన్ని తప్పించేందుకు గ్రామ సంక్షేమం సౌకర్యం కోసం ఈ చాలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శశి, అనివేష్, సతీష్ తదితరులు పాలుగోన్నారు.



# మిషన్ భగీరథ పైప్‌లైన్ లీక్

## -- రోడ్డుపై వృథాగా పోతున్న నీరు

**ఆలూర్ గాండివం ఏప్రిల్ 1**

ఆలూర్ మండలంలోని మిర్దపల్లి రోడ్డులో మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్‌కు లీకేజ్ ఏర్పడింది. అనేక రోజులుగా ఈ సమస్య కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో విలువైన తాగునీరు వృథాగా పోతుంది.పైప్‌లైన్ లీక్ కారణంగా నీరు రోడ్డుమీద ప్రవహిస్తూ బురదమయంగా మారింది. దీంతో ప్రధాన రహదారిపై ప్రయాణించే వాహనాలు స్కిడ్ అవుతున్నాయి. ఈ పరిస్థితి స్థానికులు, ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది.ఇకపోతే, మిషన్ భగీరథ నీరు గత కొన్ని రోజులుగా చేరడంతో రోడ్డుపై చిన్నపాటి కుంటలను తలపించేలా నీరు నిల్వవుతోంది. దీని వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.స్థానికులు పలుమార్లు గ్రిడ్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడం గమనార్హం. మెయిన్ పైప్‌లైన్ లీక్ కారణంగా నీరు పొలాల్లోకి చేరి పంటలకు నష్టం కలుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లీకేజీని తక్షణమే సరిచేయాలని గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.





# వివాహ వేడుకల్లో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే

**దేవరకద్ర, ఏప్రిల్ 1 గాండీవం:**

నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో జరిగిన మరాఠీ శ్రీనివాసులు కుమారుడి వివాహ వేడుకల్లో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు

**దేవరకద్ర, ఏప్రిల్ 1 గాండీవం:**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం రైతులు 24 క్వింటాళ్ల ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి అత్యధికంగా కింటాల్ కు రూ. 2358 ధర పలికింది. అతి తక్కువగా రూ.2202 ధర పలికింది. అలాగే 10 క్వింటాళ్ల హంస ధాన్యాన్ని రైతుల విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ. 1,751 ధర పలికింది. అలాగే అతి తక్కువగా కూడా అంతే ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.




# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు

## - రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేసిన సిపి వి.సి. సజ్జనర్,

**హైదరాబాద్ గాండీవం దినపత్రిక ఏప్రిల్ 1 :**

హైదరాబాద్: హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వర్తించి, మంగళ వారం నాడు వయోపరిమితి తీరి పదవీ విరమణ పొందుతున్న పోలీస్ అధికారుల గౌరవార్థం మంగళవారం నాడు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ముఖ్యాంశాలు**:సన్మానం మరియు ప్రశంస: పదవీ విరమణ పొందుతున్న అధికారులను సిపి శాలువాలతో సత్కరించి, మెమెంటోలను అందజేశారు. పోలీస్ శాఖకు వారు అందించిన అంకితభావంతో కూడిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. వారి తదుపరి జీవితం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేత: సిటీ పోలీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరపున రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను కమిషనర్ గారు అధికారులకు అందజేశారు. నేడు పదవీ విరమణ పొందిన వారిలో 01 ఇన్‌స్పెక్టర్, 05 ఎస్.ఐ లు, 10 ఎ.ఎస్.ఐ/ఆర్.ఎస్.ఐ లు, మరియు 03 హెడ్ కానిస్టేబుల్/ఏ.ఆర్. హెచ్.సి లు కలిపి మొత్తం 19 మంది పోలీస్ అధికారులు ఉన్నారు.గౌరవప్రదమైన వీడ్కోలు: విధి నిర్వహణ ముగించుకుని ఇంటికి వెళ్తున్న రిటైర్డ్ అధికారుల పట్ల గౌరవార్థం, వారిని స్వయంగా వారి నివాసాల వద్ద దింపడానికి కమిషనర్ గారు ప్రభుత్వ వాహనాలను ఏర్పాటు చేయడం విశేషం.ఈ కార్యక్రమంలో డిసిపి (అడ్మిన్) మరియు సొసైటీ ఎక్స్-అఫీషియో ప్రెసిడెంట్ శ్రీమతి కె. వెంకట లక్ష్మి, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు సొసైటీ సెక్రటరీ నల్లా శంకర్ రెడ్డి, ట్రెజరర్ జి.ఎం.ఎస్. విక్టర్, డైరెక్టర్లు కె. రత్నకుమారి, ఎ.ఎస్.డి. శాంతి, ఎం. కేశవ్, శ్రీ డి. లక్ష్మణ్ కుమార్, పి. వినీత్, బి. అప్పల సూరి మరియు కో-ఆప్టెడ్ సభ్యులు శ్రీ కె. జనార్దన్ రెడ్డి, కె. శ్రీశైలం పాల్గొన్నారు.ఇట్లు,నల్లా శంకర్ రెడ్డి, సెక్రటరీ, సిటీ పోలీస్ కో-ఆప్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, ప్రెసిడెంట్, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్, హైదరాబాద్.



# “38 ఏళ్ల నిష్కళంక సేవలు అభినందనీయం:

## ఏఎస్ఐ చంద్రయ్య పదవీ విరమణ వేడుకలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,

**వికారాబాద్ జిల్లా గాండీవం దినపత్రిక ఏప్రిల్ 1**

ఉమెన్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ (ూూ×)గా విధులు నిర్వహిస్తూ, నేడు పదవీ విరమణ పొందిన జి. చంద్రయ్య ను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా హాజరై, చంద్రయ్య ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సుదీర్ఘంగా 38 సంవత్సరాలకు పైగా పోలీస్ శాఖలో అంకితభావంతో సేవలు అందించిన చంద్రయ్య కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. పోలీస్ విభాగంలో ఎలాంటి రిమార్క్ లేకుండా, క్రమశిక్షణతో సుదీర్ఘ కాలం విధులు నిర్వహించడం అనేది చాలా కఠినమైన విషయమని, అది కేవలం వృత్తి పట్ల నిబద్ధత ఉన్నవారికే సాధ్యమని ఆమె పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన చొరవను ఆదర్శంగా తీసుకోవాలని తోటి సిబ్బందికి సూచించారు. ఇకపై ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి పూర్తి ఆరోగ్యంతో, ప్రశాంతమైన జీవనం గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు వేడుకలో ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఉమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ సరోజా, ఆర్ఐ శ్రీశైలం, జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్ తో పాటు పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.



# కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా బి ర్ టి యూ తో సహా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో నిరసన

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 01 గాండీవం :**

నారాయణగూడ నుంచి లేబర్ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీపెద్ద ఎత్తున పాల్గొన్న అన్ని కార్మిక సంఘాలు లేబర్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత బి ర్ టి యూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ కామెంట్స్ కార్మిక వ్యతిరక 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలి లేబర్ కోర్లను అమలు చేయబోమని ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేసి వెనక్కి పంపాలి లేబర్ కోడ్ పై రేవంత్ రెడ్డి తమ నిర్ణయాన్ని తెలపాలి మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేసేలా నాలుగు లేబర్ కోడ్స్ చట్టాన్ని అమలు చేస్తోంది కార్మిక చట్టాలను బీజేపీ ప్రభుత్వం మార్పులు చేయడం దుర్మార్గం



# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నా

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**నారాయణఖేడ్ ఏప్రిల్ 01 గాండీవం**

నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని రాపర్తి గ్రామంలో వార్డ్ సభ్యులు నిరుడి రత్నయ్య ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశం వేడుకలో పాల్గొని నిరుడి లావణ్య కు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోల పట్లోళ్ళ చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచ్ విఠల్ రావు పాటిల్.బ్రాహ్మానంద రెడ్డి.రఘుపతి రెడ్డి. రాధాకిషన్..కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు హన్మశీడ్లు. జైరాజ్. రాజేశ్వర్ గౌడ్ .కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరోగ్య శిబిరం

## -- 265 మంది విద్యార్థులకు పరీక్షలు

**ఆలూర్ ఏప్రిల్ 1 గాండివం**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆలూర్ మండలం కేంద్రం లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విస్తృత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 265 మంది విద్యార్థులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలను గుర్తించారు. అనంతరం దంత ఆరోగ్యం, కంటి సంరక్షణ, చర్మ అలర్జీలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదనంగా వడదెబ్బ నివారణ, మానసిక ఒత్తిడి నియంత్రణ, సీపీఆర్ (ఙూ=) వంటి ప్రాథమిక ఆరోగ్య అంశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ నరేష్,డాక్టర్స్ సతీష్, స్నేహ, అజయ్ కుమార్, సంతోష్, ఆయేషా, రక్షిత, నీలిమ, ఎంఎల్హెచ్‌పి బ్లేసీ ఇవాంజలిన్, వంశీ కృష్ణ, ప్రజ్వల, పిహెచ్ఎన్ వల్లీ, హెల్త్ సూపర్వైజర్లు అజీమా, నళిని, మెయిల్ అసిస్టెంట్లు సంతోష్, ఫిమేల్ అసిస్టెంట్లు రాజగంగు, భారతి, ప్రసన్నతో పాటు ఆర్బీఎస్కే ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# మారనున్న లోన్ రూల్స్

## లోన్స్ తీసుకునేవారికి అలర్ట్... ఏప్రిల్ 1 నుంచి 5 కొత్త రూల్స్

**హైదరాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 01 గాండీవం :**

ప్రతి వ్యక్తికి సులభమైన రుణం, వేగవంతమైన క్రెడిట్ స్కోరు అప్‌డేట్స్, అదనపు నామినీలు... ఇలా 2026 ఏప్రిల్ నుండి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకువచ్చిన కొత్త రూల్స్ రుణాలు తీసుకునేవారిపై ప్రభావం చూపిస్తాయి. ఏప్రిల్ 1 నుండి 5 పెద్ద రుణ మార్పులు అమలులోకి వస్తాయి. రుణాల నియమాలు 2026లో వ్యక్తులకు తేలికైన, పారదర్శకమైన రుణ అనుభవం ఇవ్వడానికి కొన్ని కొత్త రూల్స్ ప్రకటించబడ్డాయి.ఈ మార్పులు రుణాలు తీసుకునేవారు, ఆభరణ వ్యాపారులు, బ్యాంక్ ఖాతాదారులపై ప్రభావం చూపనున్నాయి. క్రెడిట్ స్కోరు వేగంగా అప్‌డేట్ అవ్వడం నుండి ప్రీ పేమెంట్ ఛార్జీలు లేని పరిస్థితులు వరకు, ఈ సంస్కరణలు వ్యక్తిగత ఆర్థిక వ్యవస్థను సులభం, ఫ్లెక్సిబుల్ చేస్తాయి. ముందుగా, ఖాతాదారులు ఇప్పుడు 4 నామినీల వరకు చేర్చుకోవచ్చు. ఇది బ్యాంక్ ఖాతాలు, బ్యాంక్ లాకర్లు రెండింటికీ వర్తిస్తుంది. ఈ మార్పు ఆర్థిక భద్రతను పెంచుతుంది. అనుకోని పరిస్థితుల్లో కుటుంబ ఆస్తులను సులభంగా నిర్వహించగలుగుతుంది.రెండవది, క్రెడిట్ స్కోరు అంటే సిబిల్ స్కోరు. ఇక ప్రతి 7 రోజులకు ఈ స్కోరు అప్‌డేట్ అవుతుంది. ఇప్పటివరకు నెలకు ఒక్కసారి మాత్రమే అప్‌డేట్ అవుతుండేది. ఇప్పుడు ప్రతి నెల 7, 14, 21, 28వ తేదీల్లో క్రెడిట్ స్కోరు అప్‌డేట్ అవుతుంది. దీని వల్ల రుణ చెల్లింపులు వేగంగా అప్‌డేట్ అవుతాయి. మిస్ అయిన చెల్లింపులు వెంటనే స్కోరులో చూపిస్తాయి. రుణాలు తీసుకున్నవారికి తక్కువ సమయంలో స్కోరు అప్‌డేట్ అవుతుంది. ఈ మార్పు క్రెడిట్ ప్రొఫైల్ మెరుగుపరచడానికి ప్రయత్నిస్తున్న వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది.మూడవది, 2026 జనవరి 1 నుండి ఫ్లోటింగ్ రేట్ రుణాలపై ఫోర్‌క్లోజర్ లేదా ప్రీ పేమెంట్ జరిమానాలు ఉండవు. ఇది హోమ్ లోన్స్, కార్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్, పర్సనల్ లోన్స్‌కు వర్తిస్తుంది. రుణగ్రహీతలు అదనపు ఖర్చు లేకుండా రుణం ముందస్తుగా ముగించుకోవచ్చు. దీని వల్ల రుణ చెల్లింపు మరింత ఫ్లెక్సిబుల్ అవుతుంది. ఖర్చును తగ్గిస్తుంది. నాలుగవది,



ఆభరణ వ్యాపారులకు గోల్డ్ మెటల్ లోన్స్ (జీఎంఎల్ ) పేమెంట్ టెన్యూర్ 180 రోజుల నుండి 270 రోజులకు పొడిగించబడింది. ఈ పొడిగింపు లిక్విడిటీని పెంచుతుంది. ఆభరణ వ్యాపారులు క్యాష్‌ఫ్లో సులభంగా నిర్వహించగలుగుతారు. చివరగా, బలమైన క్రెడిట్ ప్రొఫైల్ ఉన్న వారికి రుణ షరతులను సులభంగా చర్చించుకునే అవకాశం కల్పిస్తుంది. తక్కువ వడ్డీ రేట్లు సాధ్యమవుతాయి. ఎక్కువ కాలం రుణం కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు. అధిక స్కోరు ఉన్నవారికి చవకైన రుణాలు, మెరుగైన ఆర్థిక డీల్స్ లభిస్తాయి.ఈ కొత్త రూల్స్ ద్వారా రుణాలు తీసుకునేవారు, వ్యాపారులు, కుటుంబాలు మొత్తం ఆర్థిక వ్యవస్థను సులభంగా, వేగంగా, సురక్షితంగా నిర్వహించుకోవచ్చు. ఈ మార్పులు మన వ్యక్తిగత ఆర్థిక భవిష్యత్తును మరింత ఫ్లెక్సిబుల్‌గా, సౌకర్యవంతంగా చేస్తాయి.

# మినీ శ్రీకాంత్ సేవా నిస్వార్థం

## సొంత ఖర్చులతో రోడ్ల మరమ్మత్తులు

**ఆలూర్ ఏప్రిల్ 1 గాండివం**

ఆలూర్ మండలంలోని దేగాం, గగుపల్లి, మిర్దపల్లి గ్రామాల మధ్య ఉన్న రహదారులు పెద్ద గుంతలు, పిచ్చి చెట్ల వల్ల ప్రమాదకరంగా మారాయి. ఈ కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించి ఉజ్వల ట్రస్ట్ ఆధ్వర్యంలో మినీ శ్రీకాంత్ ముందుకొచ్చి, తన సొంత ఖర్చులతో రోడ్లలో ఉన్న గుంతలను పూడ్చడం, పక్కనున్న పిచ్చి చెట్లను తొలగించడం వంటి పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండి నాడ్పి గంగాధర్, వార్డ్ మెంబర్ ఆకాష్, రాజు, అజిత్, నారాయణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# బస్సు తగలబడుతుంటే చెప్పులు మర్చిపోయానని మళ్లీ లోపలకు వెళ్ళిన మహా తల్లి..

**తెలంగాణ ఏప్రిల్ 1 గాండీవం**

విజయవాడలో ఈరోజు తెల్లవారు జామున ప్రైవేట్ బస్సులో మంటలు చెలరేగాయి., రావులపాలెం నుంచి హైదరాబద్ వెళ్తున్న సాయి ఆర్కే ట్రావెల్స్ బస్సు, బస్టాండ్ దగ్గరకు వచ్చాక చెలరేగిన మంటలతో కలకలం చెలరేగింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వెంటనే అప్రమత్తమై మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది, బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగినట్టు గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ ఘటనలో విచిత్రం ఏమిటంటే, బస్సు తగలబడుతుంటే, ఓ మహిళ బస్సులో చెప్పులు మర్చిపోయానని మళ్లీ బస్సులోకి పోయి చెప్పులు తెచ్చుకోవడం.. కొసమెరుపు..




# పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## -నేడు కళ్యాణ మహోత్సవం, రాత్రి గరుడ వాహన సేవ, రథోత్సవం

**దేవరకద్ర, ఏప్రిల్ 1 గాండీవం:**




మహబూబ్ నగర్ జిల్లా ధర్మాపూర్ వద్దనున్న కల్లం గుట్ట దేవాలయంపై వెలసిన శ్రీ కపిలాంద్రి రుక్మిణి పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రతి ఏడాది ధర్మాపూర్ జాతీయ రహదారి పక్కన గుట్టపై వెలసిన స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే గత నెల 31న స్వామివారి బ్రహ్మోత్సవాలు సాంప్రదాయ రీతిలో ప్రారంభమయ్యాయి. ఈనెల 4 వరకు ఈ బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజు దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త వైష్ణవం నరసింహయ్య ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈనెల 2న రుక్మిణి పాండురంగ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. అలాగే అదే రోజు రాత్రి 11 గంటలకు స్వామివారి గరుడవాహన సేవా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. తెల్లవారుజామున స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ నెల 3న దేవాలయం చుట్టూ బండ్లు (శకటోత్సవం) తిరిగే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు అన్నదాన. కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు. కావున ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని గ్రామస్తులు, దేవస్థానం భక్త బృందం సభ్యులు ముక్తకంఠంతో కోరారు. బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామివారి దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ బల్బులతోపాటు మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.



# “కర్ణాటకలో దారుణం...

## రోడ్డు మద్యే భార్యను హత్య చేసిన భర్త...

**కర్ణాటక గాండీవం దినపత్రిక ఏప్రిల్ 1:**



కర్ణాటక రాష్ట్రంలో ఘోర ఘటన చోటుచేసుకుంది. కలబుర్గి జిల్లాలోని అఫ్జల్పూర్ తాలూకా బాలుర్గి గ్రామం సమీపంలో ఓ వ్యక్తి తన భార్యను రోడ్డుమద్యే దారుణంగా హత్య చేయడం కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.పోలీసుల వివరాల ప్రకారం, మహారాష్ట్రలోని బారామతికి చెందిన 26 ఏళ్ల మహిళ తన భర్తతో కలిసి కారులో ప్రయాణిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. భర్త అకస్మాత్తుగా వాహనాన్ని ఆపి, భార్యపై దాడి చేసినట్లు సమాచారం.ఆ తర్వాత నిందితుడు పదునైన ఆయుధంతో భార్య గొంతు కోసి, ఆమెపై కారును ఎక్కించి మరింత క్రూరంగా హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ దారుణ ఘటన జరుగుతున్న సమయంలో అక్కడి గుండా వెళ్లిన కొందరు వ్యక్తులు ఆపకుండా చూస్తూ ఉండిపోయారని సమాచారం. కొందరు ఈ ఘటనను తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించడం మరింత ఆందోళన కలిగించింది. ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఘటన సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫోరెన్సిక్ బృందం, డాగ్ స్క్వాడ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ హత్య వెనుక అసలు కారణాలు ఇంకా స్పష్టంగా తెలియలేదు. కుటుంబ విభేదాలు లేదా ఇతర కారణాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు కలిగించింది. ముఖ్యంగా ప్రజల ముందే ఇంత క్రూరంగా హత్య జరగడం, దాన్ని చూసి కూడా ఎవరు అడ్డుకోకపోవడం సమాజంలో మనుషుల స్పందనపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. రూపొందించబడింది. కేసు దర్యాప్తులో ఉన్నందున వివరాలు మారే అవకాశం ఉంది. ఇది సున్నితమైన అంశం

# కొట్లాపూర్ శివారులో ప్రభుత్వ భూమిపై అక్రమ రహదారి..? గ్రామస్తుల ఆగ్రహం

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 01 గాండీవం :**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం కుతబ్షహీపేట శివారు పరిధిలోని సర్వే నంబర్ 16లో ఉన్న సుమారు 2 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిపై వివాదం నెలకొంది. ఈ భూమిని గతంలో డా. కృష్ణయ్య కొనుగోలు చేసి మామిడి తోటగా అభివృద్ధి చేసినట్లు సమాచారం. ఆయన మరణం అనంతరం రెవెన్యూ అధికారులు భూమిని ఖరీజ్ ఖాతాలో నమోదు చేసి ప్రభుత్వ అధీనంలోకి తీసుకున్నారు.అయితే, రోడ్డుకు ఆనుకుని ఉన్న ఈ భూమిని వెనుక భాగంలో ఉన్న కొట్లాపూర్ శివారు పరిశ్రమ స్థలానికి వెళ్లే మార్గంగా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పరిశ్రమ ఏర్పాటుకు భూమి చదును చేసే క్రమంలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే మామిడి తోటను తొలగించి రహదారి ఏర్పాటుచేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఒక మండలానికి చెందిన భూమి అవసరాల కోసం మరో మండలంలోని ప్రభుత్వ భూమిని వినియోగించడం చట్టబద్ధమా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ చర్యపై తక్షణమే విచారణ జరిపి అక్రమంగా ఏర్పాటు చేసిన రహదారిని నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.స్థానికుల ఆందోళనతో ఈ వ్యవహారం మరింత ఉద్రిక్తతకు దారితీసే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# హిందూ--ముస్లిం మతస్తుల ఐక్యతకు ప్రతీకగా ఇసపల్లి గ్రామంలో బియ్యం వితరణ

**ఆలూర్ ఏప్రిల్ 1 గాండివం**

ఆర్మూర్ మండలంలోని ఇసపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా సామాజిక ఐక్యత, హిందూ ముస్లిం మతస్తుల ఐక్యతకు ప్రతీకగా సేవా కార్యక్రమం బుధవారం ఆ గ్రామానికి చెందిన మైనారిటీ నాయకుడు, ఉత్తర తెలంగాణ మైనారిటీ శాఖ అధ్యక్షులు మహబూబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ జయంతి పురస్కరించుకొని గ్రామంలో హనుమాన్ మందిరం వద్ద నిర్వహించే అన్నదాన సత్రానికి మైనారిటీ నాయకుడు మహబూబ్ ఒక క్వింటల్ బియ్యాన్ని వితరణ చేశారు. ఈ బియ్యాన్ని ఉత్తర తెలంగాణ మైనార్టీ శాఖ అధ్యక్షులు మహబూబ్ బుధవారం అందజేశారు.

ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు మహబూబ్ మాట్లాడుతూ.. హిందూ--ముస్లిం ఐక్యతను పెంపొందించడానికి హనుమాన్ జయంతి సందర్భంగా బియ్యం వితరణ చేసేందుకు నిర్ణయించు కున్నట్లు చెప్పారు. సమాజంలోని అన్ని కులస్తుల వ్యక్తులమందరం పండుగలు అన్నీ మనందరి సొంతమని, పరస్పర సహకారంతో సమాజం ముందుకు సోదర భావంతో తీసుకుపోవా లన్నారు. అనంతరం గ్రామ పెద్దలు, యువకులు మైనారిటీ నాయకుడైన మహబూబ్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



Published from SANGAREDDY and Printed at SMILYS ONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY Editor: AT Rajarao, E.mail: arimishettiatrajarao640@gmail.com, Cell: 9948462690. PRGI TGTEL/25/A0888

# డంపింగ్ యార్డ్ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలి

## రైతు ప్రజా సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు

**హుజురాబాద్, ఏప్రిల్ 01, గాండీవం :**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రాంతంలో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా జనావాసాల మధ్య నెలకొల్పే డంపింగ్ యార్డ్ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, రైతు ప్రజాసంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు.గత పది రోజులుగా హుజురాబాద్ ప్రాంతంలో డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా అఖిల పక్ష వివిధ కుల ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలకు మద్దతుగా బుధవారం వేలాది మంది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో అంబేద్కర్ కూడలి చౌరస్తాలో చుట్టూ అర కిలో మీటరుతో పాఠశాలల యాజమాన్యాల వారిచే మానవ హారం నిర్వహించారు. ఎలాంటి ప్రజాబిప్రాయ సేకరణ చేయకుండా జనావాసాల మధ్య ప్రాణ కోటికి, అన్నదాతల వ్యవసాయ రంగానికి జల వాయు కాలుష్యముతో నష్టం చేకూర్చే డంపింగ్ యార్డు ప్రాజెక్టు వెంటనే రద్దు చేయాలని పలువురు విద్యార్థినీ విద్యార్థులు డిమాండ్ చేస్తూ నినదించారు. రెండు గంటల సేపు వాహనాలు బారులు దీరి వాహనాల్లో వచ్చిన వారు సైతం ఈ ఆందోళనలకు మద్దతుగా సంఘీభావం తెలిపారు. మొత్తం మున్సిపల్ కౌన్సిలర్లు, సింగాపూర్, మాందాటిపేట్ గ్రామాల గ్రామ పంచాయతి సర్పంచ్, ఉప-సర్పంచ్ లు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ గౌరు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు దీక్షా శిబిరంలో కూర్చొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ, ఇట్టి డంపింగ్ యార్డ్ ప్రాజెక్టు ను రద్దు చేసే వరకు అధికార పార్టీకే చెందిన తాము సైతం ఉద్యమంలో పాల్గొంటున్నామని. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా.. హుజురాబాద్ ప్రాంత సమీపంలో సిర్సపల్లి సరిహద్దు వద్ద జనావాసాల మధ్య నెలకొల్పే డంపింగ్ యార్డ్ ప్రాజెక్టును రద్దు చేయాలని కోరుతూ.. తన అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించిందని తెలిపారు.రైతు ప్రజాసంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు మాట్లాడుతూ, ప్రజాభిప్రాయాన్ని మన్నించి తక్షణమే డంపింగ్ యార్డు ప్రాజెక్టును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పోలాడి రామారావు హెచ్చరించారు. గుట్టు చప్పుడు కాకుండా నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల మధ్య నెలకొల్పే డంపింగ్ యార్డ్ ప్రాజెక్టు కు వ్యతిరేకంగా ఉదృతంగ ఉద్యమం జరుగుతుంటే ప్రజాభీష్టానికి అనుగుణంగా పాలకులు తక్షణమే స్పందించి డంపింగ్ యార్డ్ ప్రాజెక్టును రద్దు చేస్తూ అధికార ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు సైతం డంపింగ్ యార్డ్ ప్రాజెక్టు విషయంలో నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి తప్పిదాలకు పాల్పడినారని. అట్టి అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తాము డంపింగ్ యార్డుకు వ్యతిరేకం కాదని. జనావాసాల మధ్య కాకుండా ప్రజాభిప్రాయ సేకరణతో జనావాసాలకు దూరంగా తరలించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన గ్రామ సభల్లో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతిల్లో డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా తీర్మానాలు చేయిస్తున్నామని. అధికారులకు వినతి పత్రాలు అందజేస్తామని. ఇప్పటికే పోస్టు కార్డుల ద్వారా సిఎం రేవంత్ కు ఉత్తరాలు రాసి పంపించామని. ప్రభుత్వ స్పందన లేకుంటే అనేక రూపాల్లో మరింత ఉదృతంగా ఉద్యమిస్తామని. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ముట్టడించి నిరసనలు వ్యక్తం చేస్తామని పోలాడి రామారావు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు వర్థినేని రవీందర్ రావు, బండ సింధూజ, సర్పంచ్ పోల్సానీ రామారావు, ఉప సర్పంచ్ రాజేశ్వర్ రావు, సింగిల్ విండో చైర్మన్లు ఎడవెల్లి కొండాల్ రెడ్డి, గౌరు కరుణాకర్ రెడ్డి, రైతు ప్రజాసంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామిరెడ్డి, నిర్వాహకులు పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, మల్లారెడ్డి, జయపాల్ రెడ్డి, సమ్మయ్య , మూగల రాజిరెడ్డి, ముచ్చా సమ్మిరెడ్డి, విష్ణుదాస్ గోపాల్ రావు, మహిళా సంఘాల నేతలు, వివిధ పాఠశాలల యాజమాన్యాల నాయకులు, వివిధ కుల సంఘాలు, రైతు ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# ఆయిల్‌పామ్ రైతులకు భారీ ఊరట... గెలల ధర రికార్డు స్థాయికి

**భద్రాది కొత్తగూడెం జిల్లా బ్యూరో, ఏప్రిల్ 1, గాండీవం**

రాష్ట్రంలోని ఆయిల్‌పామ్ సాగుదారులకు పెద్ద ఎత్తున ఊరట లభించింది. మార్కెట్ పరిస్థితులు, అంతర్జాతీయ ముడి పామాయిల్ ధరలను పరిగణనలోకి తీసుకుని తెలంగాణ ఆయిల్ ఫెడ్ గెలల ధరను రికార్డు స్థాయికి పెంచింది.ఫిబ్రవరి నెలలో టన్ను ధర రూ. 21,546గా ఉండగా, మార్చి నెలకు రూ. 1,459 పెంచి రూ. 23,005గా ఖరారు చేసింది. సంస్థ చరిత్రలో తొలిసారిగా టన్ను ధర రూ. 23 వేల మార్కును దాటడం విశేషం. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్‌పామ్ రైతుల్లో నూతనోత్సాహం నెలకొంది.ఈ ధరల పెంపులో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. రైతులకు గరిష్ఠ లాభాలు చేకూరేలా మంత్రి తరచూ సమీక్షలు నిర్వహిస్తూ, ఆయిల్ ఫెడ్ ద్వారా మెరుగైన ధరలు అందేలా చర్యలు తీసుకున్నారు.అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావం రైతులపై పడకుండా ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితాన్నిస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును విస్తరించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం ఈ నిర్ణయంతో మరింత బలపడింది.ఆయిల్ ఫెడ్ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాత ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో రైతులు సంబరాలు జరుపుకున్నారు. పంటకు గిట్టుబాటు ధర అందేలా కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. పలుచోట్ల ఆయన చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ ధరల పెంపుతో రాబోయే రోజుల్లో మరింత మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు చూపే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# దేశ భద్రతకు మార్గం వేస్తున్న బి ఆర్ ఓ లో శ్రీ. రంగినేని శ్రీనివాసరావు కీలక పాత్ర

**తెలంగాణ ఏప్రిల్ 1 గాండీవం**

దేశంలోని అత్యంత క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల్లో కూడా రహదారులు, వంతెనలు నిర్మిస్తూ భద్రతా వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోంది బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బి ఆర్ ఓ ). సరిహద్దు ప్రాంతాల నుంచి దూర అరణ్యాల వరకూ కనెక్టివిటీ పెంచడంలో దీ=ూ చేస్తున్న పని దేశ భద్రతా వ్యూహంలో కీలక భాగంగా మారింది.ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతం దీనికి తాజా ఉదాహరణ. ఒకప్పుడు నక్సలైట్ ప్రభావానికి కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతాల్లో, గత కొంతకాలంగా మౌలిక వసతుల అభివృద్ధి వేగం పెరిగింది. అడవుల్లోకి రహదారులు చొచ్చుకుపోవడం, వంతెనలు నిర్మించబడటం వల్ల భద్రతా దళాల చొరబడే సామర్థ్యం పెరిగింది. అలాగే, దూరప్రాంత గ్రామాలు ప్రభుత్వ సేవలకు మరింత దగ్గరయ్యాయి.ఈ మార్పులో భాగంగా, దీ=ూ ఆధ్వర్యంలో సుమారు 75 కిలోమీటర్ల కొత్త రహదారి నెట్‌వర్క్‌ను పూర్తిగా మొదటి నుంచి నిర్మించడం, అలాగే 20 బేలీ బ్రిడ్జ్‌లను ఏర్పాటు చేయడం వంటి కీలక పనులు చేపట్టబడ్డాయి. ఇవి కేవలం అభివృద్ధి పనులు మాత్రమే కాదు -- భద్రతా వ్యూహంలో భాగమైన నిర్మాణాలు.ఈ ప్రాజెక్టుల అమలులో పనిచేసిన ఇంజినీరింగ్ బృందాల్లో తెలంగాణకు చెందిన ఆర్. శ్రీనివాసరావు కూడా ఒకరు. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన ఆయన ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ (×జూ) అధికారి. ప్రస్తుతం దీ=ూలో ప్రాజెక్ట్ హిరాక్ చీఫ్ ఇంజినీర్‌గా సేవలందిస్తున్నారు.పబ్లిక్ డొమైన్‌లో లభ్యమయ్యే వివరాల ప్రకారం, క్లిష్ట పరిస్థితుల్లో కూడా మౌలిక వసతుల నిర్మాణాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో ఆయనకు విస్తృత అనుభవం ఉంది. సమయపాలన, నాణ్యత ప్రమాణాలు, మరియు భద్రతా అవసరాలను సమన్వయం చేస్తూ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ఆయన బృందం పాత్ర ప్రస్తావించబడుతోంది.దేశ సేవలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా, 2026 జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశిష్ట సేవా పతకం (ఎఅంష్ట్రఅంష్ట్ర ావఝ వీవఝశ్రీ)తో సత్కరించబడ్డారు.ఈ తరహా ప్రాజెక్టులు కేవలం అభివృద్ధి సూచికలు మాత్రమే కాదు -- అవి సమాజ మార్పుకు దారి తీసే పునాది. రోడ్ల నిర్మాణం ద్వారా దూర ప్రాంతాలు దేశ ప్రధాన ప్రవాహంతో కలుస్తాయి.తెలంగాణ నుంచి వచ్చిన ఒక ఇంజినీర్ దేశంలోని అత్యంత సవాలుతో కూడిన ప్రాజెక్టుల్లో కీలక బాధ్యతలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణం. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన యువతకు ఇది ఒక స్ఫూర్తి కథగా నిలుస్తోంది.దేశ అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర ఎంత ముఖ్యమో మరోసారి గుర్తుచేస్తూ, బస్తర్ అడవుల్లో మార్గం వేసిన ఈ తెలుగు ఇంజినీర్ ప్రయాణం -- తెలంగాణకు గర్వం, దేశానికి అవసరం.



# ప్రజా పాలనలో వేగం...

## అశ్వారావుపేటలో విస్తృత శుభ్రత కార్యక్రమం

**అశ్వారావుపేట, ఏప్రిల్ 1, గాండీవం.**

అశ్వారావుపేట మండల కేంద్రంలో ప్రజా పాలనను ప్రజలకు చేరువ చేసే లక్ష్యంతో చేపట్టిన 99 రోజుల ప్రగతి కార్యాచరణలో భాగంగా అశ్వారావుపేట పురపాలక సంఘం పరిధిలో శుభ్రత కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి.పదవ వార్డు కౌన్సిలర్ మిండా హరిబాబు ఆధ్వర్యంలో ఏ ఎస్ ఆర్ నగర్‌లో విస్తృత స్థాయిలో వీధుల శుభ్రత, డ్రైనేజ్ శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు కలిసి చెత్తను తొలగించి, డ్రైనేజీలలో పేరుకుపోయిన మురుగును పూర్తిగా శుభ్రం చేశారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మిండా హరిబాబు మాట్లాడుతూ, “శుభ్రతే ఆరోగ్యానికి మూలం. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తేనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యం” అని పేర్కొన్నారు. ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు.అలాగే శుభ్రపరిచిన డ్రైనేజీలలో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మున్సిపల్ వాహనం వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా చేసి అందించాలని సూచించారు.ఈ సందర్భంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి శుభ్రత కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దోరెపల్లి కరుణ, దయాకర్, వీరన్న, మస్తాన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# 17 మంది కి 6 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సంగారెడ్డి జిల్లా,ప్రతినిధి, ఏప్రిల్ 01 గాండీవం :**

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న నియోజకవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజేనేయులు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్,సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్ సంగారెడ్డి పట్టణం జగ్గారెడ్డి గారి క్యాంప్ కార్యక్రమంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలు పంపిణీ చేయడం జరిగింది . 17మంది లబ్ధి దారులకు సుమారు 6 లక్షల విలువైన చెక్కులు మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ నియోజకవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ అశోక్ రెడ్డి పట్టణ అధ్యక్షులు జార్జ్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్,మహేష్, మహేష్ గౌడ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# డిమాండ్లు నెరవేర్చకుంటే గ్రామ సభ బహిష్కరణ

## దాదాయిపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ దేశ్ పాండే నర్సింగ్ రావు

**టేక్మాల్ ఏప్రిల్ 1, గాండీవం**




మెదక్ జిల్లా టెక్మల్ మండల పరిధిలోని దాదాయిపల్లి గ్రామానికి జరుగుతున్న అన్యాయంపై గ్రామస్థులు సమరశంఖం పూరించారు. మండలంలోని ఇతర గ్రామాలకు ఎస్ హెచ్ జి స్వయం సహాయక సంఘం భవనాలు మంజూరైనప్పటికీ, తమ గ్రామానికి మాత్రం ఇప్పటివరకు నిధులు కేటాయించకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిధుల మంజూరులో తీవ్ర జాప్యంగ్రామ అభివృద్ధికి అత్యంత కీలకమైన ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులు రూ. 5,00,000/- కూడా గత కొంతకాలంగా నిలిచిపోవడంపై గ్రామ సర్పంచ్ శ్రీ దేశ్‌పాండే నరసింహారావు మండిపడ్డారు. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా, వినతి పత్రాలు సమర్పించినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నేడు గ్రామ సభ బహిష్కరణ గ్రామ హక్కుల కోసం, పెండింగ్‌లో ఉన్న భవనం మరియు నిధుల సాధన కోసం రేపు జరగనున్న గ్రామ సభను సామూహికంగా బహిష్కరించాలని గ్రామ పంచాయతీ సభ్యులు మరియు గ్రామస్తులు ఏకగ్రీవంగా నిర్ణయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దేశ్‌పాండే నరసింహారావు గారు మాట్లాడుతూ మా గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు ఎస్ హెచ్ జి భవనం మంజూరు చేసేవరకు రావాల్సిన ఎన్ ఆర్ జి ఎస్ నిధుల విడుదల చేసేవరకు మా పోరాటం ఆగదు. ఈ వివక్షతకు నిరసనగా గ్రామ సభను బహిష్కరిస్తున్నాము ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలి గ్రామ ప్రజలందరూ ఏకమై ఈ నిరసనలో పాల్గొనాలని, హక్కులు సాధించే వరకు పట్టు వదలొద్దని గ్రామ కమిటీ పిలుపునిచ్చింది.

# గొల్లగూడెంలో మంచి నీళ్ల రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు.

## హరకోర సరఫరా మిషన్ భగీరథ వాటర్.

## గ్రామ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం.!

## ప్రజలకు వ్యవసాయ బోరు బావులే దిక్కు..?

**టేక్మాల్, ఏప్రిల్ 01: గాండీవం**

టేక్మాల్ మండల పరిధిలోని టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైన గొల్లగూడెంలో తాగునీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తూ మిషన్ భగీరథ నీటి సరఫరా కాకపోవడంతో గ్రామస్థులు మంచి నీళ్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరమ్మత్తులకు గురైన సింగిల్ ఫేస్ మోటార్.. పట్టించుకోని పంచాయతీ యంత్రాంగం గ్రామంలోని 13, 14వ వార్డులో ఉన్న సింగిల్ ఫేజ్ మోటార్ మరమ్మత్తుకు గురై రెండు రోజులు గడుస్తున్నా, గ్రామపంచాయతీ అధికారులు కనీసం అటువైపు చూడకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో నీటి అవసరాలు పెరగడం, మరోవైపు ఉన్న నీటి వనరులు మూతపడటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.త్రాగునీటి సరఫరా ఎప్పుడొస్తుందో ఎప్పుడు వస్తాయో తెలువక గ్రామస్థులు వ్యవసాయ బోరు బావుల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. రోజువారీ కూలీ పనులకు వెళ్లి జీవనం సాగించే తాము, పనులు మానుకుని నీటి కోసమే గంటల తరబడి సమయాన్ని వెచ్చించాల్సి వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప, శాశ్వత పరిష్కారం చూపడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. చెడిపోయిన సింగిల్ ఫేజ్ మోటార్లకు మరమ్మత్తులు పూర్తి చేసి నీటిని సరఫరా చేయాలి. నిలిచిపోయిన మిషన్ భగీరథ నీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గొల్లగూడెం ప్రజల దాహార్తిని తీర్చాలని, లేనిపక్షంలో పంచాయతీ ముందు ఆందోళన చేపడతామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.



# కరెన్సీ నోట్లు పై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

## ఇ రికి మహేష్ భీమా కోరే గావ్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు

**8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్, 01,గాండివం**

భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి భీమా కోరే గావ్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఇరికి మహేష్ కేంద్ర ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.బుధవారం విలేకరుల తో మాట్లాడుతూ ఏప్రిల్ 01 1935 నా రిజర్వ్ బ్యాంక్ ఆర్బీఐ ఏర్పాటు చేసి సరిగా 91 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగా “రూపాయి సమస్య దాని మూలం దాని పరిష్కారం”అనే గ్రంథం ద్వారా రాయల్ కమిషన్ సిఫార్సులు ను ఆధారంగా ఆనాడు రిజర్వ్ బ్యాంక్ ఆర్బీఐ ఏర్పాటు చేయబడిందని రిజర్వ్ బ్యాంక్ ఆర్బీఐ పుట్టుక కు కారణం అయిన అంబేద్కర్ ఫొటో ను కరెన్సీ నోట్లపై ముద్రణ చేసి ఆయన ఈ దేశం అందరికీ ప్రజలు కోసం చేసిన కృషి ని నేటి యువత ముందుకు వచ్చి తెలుసుకో వలసిన అవసరం వుంది అని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ బీజేపీ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సాగర్,బాదె రాజలింగం, వెంకటస్వామి సార్ తదితరులు పాల్గొన్నారు.




# దేవక్కపేట్ గ్రామంలో నూతన సీసీ రోడ్లకు భూమి పూజ

**గాండీవం న్యూస్ ఏప్రిల్ 0-1,**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం దేవక్కపేట్ గ్రామంలో ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అరికిల్ల సాయిలు కలసి భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. ప్రజాపాలనలో భాగంగా గ్రామానికి రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులను కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మంజూరు చేయగా, అదనంగా రూ.10 లక్షల సీసీ రోడ్లను కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ రెడ్డి ఆమోదించినట్లు తెలిపారు.ఈ రోజు సీసీ రోడ్ల పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయని,గ్రామ అభివృద్ధికి ఇది మరో ముందడుగు అని అన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మలావత్ పూజ అజయ్,ఉపసర్పంచ్ లింగారెడ్డి,గ్రామ ఉపాధ్యక్షుడు మలావత్ రవి,మలావత్ శ్రావణ్, గుంట నాగరాజు, మురళి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడులు కార్మికుల మెడకు ఉరి తాళ్ళు..

కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం.

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం.

బ్లాక్ డే సందర్భంగా నిరసన ర్యాలీ

పెబ్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జుఖఖ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్.

**సదాశివపేట టౌన్ రిపోర్టర్ గాండీవం 01-04-26 బుధవారం**

దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులు అమలు అయితే కార్మికుల మెడకు ఉరితాడులా మారుతాయని తక్షణమే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని పెబ్బు పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు బ్లాక్ డే సందర్భంగా ఆత్మ మద్దికుంట చౌరస్తాలో ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఏం నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వి ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేడు బ్లాక్ డే సందర్భంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబరషీసవ రద్దు చేయాలని బ్లాక్ డేగా ఈరోజు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయడం ద్వారా కార్మికులకు పూర్తిస్థాయి బానిసలుగా మార్చేందుకు పెట్టుబడుదాలకు ఊడిగం చేసేందుకు లేబర్ కోర్టులు తెచ్చిందని అన్నారు. కార్మికులకు నష్టం తెచ్చే ఈ లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు దేశంలో ఉన్న గుప్పెడు మంది పెట్టుబడుదాల కోసం కొట్లాను కోట్ల మంది కార్మిక వర్గాన్ని బలి చేయడం సరైనది కాదన్నారు . కార్మిక చట్టాలను నియంతృత్వంగా దౌర్జన్య పూర్తంగా కేంద్ర ప్రభుత్వం తమ తన చేతుల్లోకి తీసుకొని మార్చివేసింది ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే రాజ్యాంగ వ్యతిరేక చర్య అని అన్నారు. బ్రిటిష్ కాలంలో బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926 ప్రకారం యూనియన్ల ఏర్పాటు కార్మిక హక్కుగా పొందారు . కానీ లేబర్ కోడితో కార్మికుల సంఘం పెట్టుకుని హక్కు సంఘటితమైన హక్కు నిరసనలు సమ్మె చేసే హక్కులపై ఉక్కు పాదం మోపారు ఉద్యోగ భద్రత పట్ల యజమానులకు అన్ని బాధ్యతలను తొలగించారు. 8 గంటల పని విధానానికి తూట్లు పొడిచే పద్ధతి ఉందన్నారు తక్షణమే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ ఏశీఎం రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లేశం పెబ్బు పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నీలం మల్లేశం నాగరాజు శ్రీరామ్ మూర్తి ,జావిద్ తదితరులు పాల్గొన్నారు




# ఖైదీల ఆరోగ్య పరిరక్షణ కోసం మెగా వైద్య శిబిరం

**ఖమ్మం ఏప్రిల్ 1, గాండీవం**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ రోజు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఖమ్మం మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఖమ్మం వారి ఆధ్వర్యంలో జిల్లా కారాగారం నందు ఖైదీల ఆరోగ్య పరిరక్షణ కోసం మెగా వైద్య శిబిరం విజయవంతంగా,నిర్వహించబడింది.ఈ శిబిరంలో కార్డియాలజీ (హృదయ సంబంధిత వైద్యం), జనరల్ మెడిసిన్, ఆప్తామాలజీ (కంటి వైద్యం) మరియు డెంటల్ (పళ్ల వైద్యం) విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొన్నారు. ఖైదీలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వివిధ వ్యాధులను గుర్తించి తగిన చికిత్స అందించారు,ప్రత్యేకంగా హృదయ సంబంధిత సమస్యలు, మధుమేహం, రక్తపోటు, కంటి సమస్యలు మరియు దంత సంబంధిత సమస్యలను గుర్తించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ శిబిరం ఖైదీల శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో శ్రీ ఏ .శ్రీధర్, పర్య వేక్షణాధికారి, జిల్లా కారాగారం, ఖమ్మం, డా. డి. రామ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఖమ్మం, డా. నరేందర్, సూపరింటెండెంట్, గవెర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఖమ్మం, డా రాంబాబు, =మీా , గవెర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఖమ్మం, డా. రాజశేఖర్, డా. చంద్రశేఖర్, డా. నాగేశ్వర రావు( జనరల్ మెడిసిన్), డా. ఎస్.సునీల్( జనరల్ మెడిసిన్), డా. లిఖిత (కార్డియాలిజిస్టు), డా ౧ఖ. అస్మా(ఆప్తమాలజీ), డా. నరేష్(డెంటల్), డా. శ్రీకాంత్ (డెంటల్), మరియు జైలు అధికారుల డా. సిద్ధార్థ, మెడికల్ ఆఫీసర్, ఏ .సక్రు, జి లక్ష్మి నారాయణ జైలర్లు, ఏ.సుభాష్, ఎం. వెంకటేశ్వర్లు, హనుమంత రావు, డిప్యూటీ జైలర్స్ పాల్గొన్నారు.




# మూడేళ్లు పైబడిన చిన్నారులందరినీ అంగన్వాడి కేంద్రానికి పంపించాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ బానోతు సునీత

**కేసముద్రం,ఏప్రిల్ 01, గాండీవం:**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డు రేకులతండాలో అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేసిన ఆరోగ్యలక్ష్మి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న పాల్గొని చిన్నారులను పౌష్టిక ఆహారం అందించారు.ఆరోగ్య లక్ష్మీ కమిటీ చైర్మన్ గా బానోత్ సునీతని మరియు బాలింతలు,పిల్లలతల్లిదండ్రుతో 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ బానోత్ సునీత మాట్లాడుతూ మూడేళ్లు పైబడిన చిన్నారులందరినీ అంగన్వాడి కేంద్రానికి పంపించాలని సూచించారు.తల్లిదండ్రులందరూ తమ పిల్లలు క్రమం తప్పకుండా అంగన్వాడీకి హాజరయ్యేలా చూడాలి ఇక్కడే వారు నేర్చుకుంటారు. ఆడుకుంటారు మరియు భవిష్యత్తుకు అవసరమైన మానసిక బలాన్ని పెంపొందించుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి దుర్గ టీచర్, వాలి,సోని,లక్ష్మి,స్నేహ, కళ్యాణి,లావణ్య,తదితరులు ఉన్నారు.



# భారతదేశంలో అతి తక్కువ ధరలకు ఆహారం ఎక్కడ దొరుకుతుందో మీరు ఊహించగలరా...?

ప్రజలను మరచిన నాయకులు....

కేవలం ఓటు కే పరిమితమైన ప్రజలను బానిసలుగా చేస్తుందా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు...

ఒకవైపు సామాన్యులు కడుపు కాలిపోతుంటే

ప్రజా ప్రతినిధులుగా పేర్కొంటున్న నాయకులకు

ఇలాంటి రాజభోగం అవసరమా......

**హైదరాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 01 గాండీవం :**

మన దేశంలోని ప్రజలను ప్రజాస్వామ్యంలో ప్రజలుగా గుర్తించడం కన్నా ఎన్నికల సమయంలో ఓటర్ల గా నే గుర్తిస్తుందని చెప్పగానే చెప్పుకోవచ్చు... ప్రజల్లో ఇంకా మార్పు రాకపోతే కేవలం ఓటు కోసమే పరిమితమై బ్రతకాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఉదాహరణకు ఇవి చూద్దాం... టీ. 1.00 .రూ సూప్. 5.50. గింజల కూర. 1.50 మధ్యాహ్న భోజనం2.00 చపాతీ. 1.00 చికెన్. 24. 50 కేక్. 4 .00 బిర్యాని. 8 .00 చేప గ్రేవీ. 13. 00 ఇవన్నీ భారతదేశంలోని పేదలకు అందుబాటులో ఉండే ఆహార పదార్థాలు మరియు ఇవి లభించే ప్రదేశం ఇండియన్ పార్లమెంట్ క్యాంటీన్ ..... ఈ పేదల నెలవారీ జీతం రూ. 80,000/- నుండి రూ:2,00,000/-వరకు ం బతికి ఉన్నంతకాలం ఎన్ని ప్రజా సేవ పదవులు పొందితే అన్ని ఫించనులు మరియు ఆదాయపు పన్ను మినహాయించి. అది మూడు రెట్లు అంచున ఉంది. సమాచార హక్కు చట్టం ఫలితంగా పొందిన పై సమాచారం గురించి పౌరులందరూ తెలుసుకోవాలి. జోకులు ఫార్వార్డ్ చేస్తున్నప్పుడు ఇలాంటి జ్ఞానాన్ని ఫార్వార్డ్ చేయడం మర్చిపోవద్దు. అటెన్షన్ ఫ్రెండ్స్: చాలా ముఖ్యం. దయచేసి చదవండి మరియు వీలైనంత త్వరగా ఇతరులకు అందించండి.... గీతా నర్గుంద్కర్ (నాబర్) నుండి పీఎం, మోడీకి విజ్ఞప్తి..పౌరుడి అభిప్రాయం! పి.ఎం.నరేంద్ర మోదీ ఈ మార్పు చేయండి మీ నాయకత్వాన్ని దేశం గుర్తిస్తుంది...కనీసం 20 ఏళ్ల సర్వీసులో ఉండాల్సిన మిగిలిన ప్రభుత్వోద్యోగులతో పోలిస్తే రాజకీయ నాయకులకు ఒక పదవీ కాలానికి జీవిత కాలపు పెన్షన్ ఇవ్వడం తీవ్ర అన్యాయం. దీంతో ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోంది.20 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం మిలిటరీలో సేవలందిస్తున్న యువతీ యువకులు, మన స్వేచ్ఛను కాపాడుతూ తమ ప్రాణాలను పణంగా పెట్టి తమ రిటైర్‌మెంట్ వేతనంలో కేవలం 50% మాత్రమే పొందుతున్నారు ఉ తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టడం ఎందుకు అని ఎవరూ వివరించలేకపోయారు. 5-14 సంవత్సరాల నుండి మారే కాలవ్యవధి - వారి అసైన్‌మెంట్ తర్వాత జీరో రిటైర్మెంట్ ప్రయోజనాలను పొందుతున్నారు.కానీ ఇదే పురుషులు ఉ మహిళలచే రక్షించబడిన, రాజధాని యొక్క సురక్షిత పరిమితుల్లో తమ రాజకీయ పదవులను కలిగి ఉన్న రాజకీయ నాయకులు, కేవలం 5 సంవత్సరాల పాటు పనిచేసిన తర్వాత పదవీ విరమణపై పూర్తి-వేతనం పొందుతారు. ఇది ఏమైనా న్యాయమేనా పీఎం సార్, ఈ నియమాన్ని మార్చండి మరియు దేశం మీకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటుంది...జీవితాంతం రాజకీయ నాయకుల పెన్షన్ రద్దు చేయండి.మీరు సబ్సిడీని వదులుకోమని సామాన్య ప్రజలను ప్రేరేపించినట్లే, పింఛనుతో సహా ఏకగ్రీవంగా మంజూరు చేసిన అనేక అనర్హమైన విపరీతమైన ప్రోత్సాహకాలు మరియు రాయితీలను వదులుకునేలా ఎంపీ లను ప్రోత్సహించండి.మరియు అది మీతోనే మొదలవుతుందని మేము ఆశిస్తున్నాము... మీరు గొప్ప ప్రేరేపకులు...అనుకూలమైన ప్రతిస్పందన కోసం ఎదురుచూస్తున్నందుకు ధన్యవాదాలు,మీ భవదీయుడు...దీన్ని స్వీకరించిన ప్రతి వ్యక్తి 20 మందికి ఫార్వార్డ్ చేస్తే, 3 రోజుల్లో, చాలా మందికి ఈ సందేశం చేరుతుంది మరియు ఇది జాతీయ ప్రచారానికి దారితీయవచ్చు.మీరు దానిని పాస్ చేయకూడదని ఎంచుకుంటే, మీరు ఎప్పటికీ ఎంపిక చేసుకోలేరు. ఈ ధైర్య సైనికులు మీకు "స్వేచ్ఛ" హక్కుని ఇచ్చారు, దాని కోసం వారు ఎంతో చెల్లిస్తున్నారు...!

# మోత్కుపల్లి గ్రామని కీ పంచాయతీ కి జాతీయ స్థాయి పంచాయతీ అవార్డు

**గాండీవం వికారాబాద్ ప్రతినిధి**

జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామ పంచాయతీలకు ఇచ్చే ప్రతిష్టాత్మక " దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాల"కు గాను మన తెలంగాణ రాష్ట్రంలోని రెండు గ్రామ పంచాయతీలు, వికారాబాద్ జిల్లా పరిధిలోని కోట్ పల్లి మండలము మోత్కుపల్లి గ్రామ పంచాయతీ మరియు సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండలము లోని ఫసల్వాడి గ్రామ పంచాయతీలు ఎన్నిక కాబడ్డాయి. ముఖ్యంగా, మన వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండలము మోత్కుపల్లీ గ్రామ పంచాయతీనకు "గుడ్ గవర్నన్స్" విభాగంలో అవార్డు రావడం జరిగింది. ఇందులో భాగంగా, గ్రామస్థులందరికి ఆన్లైన్ పౌర సేవలు అందించుట, భారత్ నెట్ మరియు జూజ సేవలు అందుబాటులో నుండుట,100% గ్రామ పంచాయతీ ఆదాయ వ్యయాలను, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను ఆన్లైన్ వెబ్సైట్ (వ-స్త్రీఖుఎ ఒఖుతీఖుయ) లో పొందు పరుచుట. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ౣవీజీణ్, ౣవీ-వీఖణ=ూా, ౣవీ-ఖ×ూూాచీ, ఖహీూాచీ+, వీ+చీ=జు+ూ(ఎడీ+ - =ూావీ+) మరియు ౣవీ+-ణ×ూనాూ వంటి పథకాలను డిజిటల్ ప్లాటఫోరమ్ ద్వారా పౌరులకు అందించుట. పారదర్శకంగా మరియు జవాబు దారితనం తో కూడుకున్న గ్రామ సభలు మరియు గ్రామ పంచాయతీ సమావేశాలను సమర్ధవంతంగా నిర్వహించుట తగిన గ్రామ పంచాయతీ రికార్డులను సమర్ధవంతంగా నిర్వహించినందుకు గాను ఈ అవార్డు లభించినందున, తెలంగాణ రాష్ట్ర శాసన సభ గౌరవ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మరియు వికారాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ. దీపక్ తివారీ గారు హర్షం వ్యక్తం చేశారు మరియు మోత్కుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలకు, వీూా, వీూణూా, ఙూూా మరియు ఙూా (జిల్లా పంచాయతీ అధికారి)లను అభినందించారు.



# విద్యార్థులకు నాసిరకం భోజనం...





అధికారులపై కలెక్టర్ అంకిత్ ఆగ్రహం"

మెనూ పాటించకపోవడంపై ఆగ్రహం

నాణ్యత లేని ఆహారం అందిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో , ఏప్రిల్ 1 గాండీవం**

దమ్మపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృత పర్యటన చేపట్టి తహసీల్దార్ కార్యాలయం, పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సేవలు, విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన నాణ్యతపై సమగ్రంగా పరిశీలించారు.మొదట తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, వివిధ విభాగాల పనితీరును తనిఖీ చేసి, దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం ఎందుకు జరుగుతోందని అధికారులను ప్రశ్నించారు. కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, రేషన్ కార్డుల దరఖాస్తులు నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. "మీసేవ" రుసుముల వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. భూ సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కరించాల్సి ఉండగా ప్రజలు ప్రజావాణికి వెళ్లాల్సిన పరిస్థితి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు.అనంతరం దమ్మపేట తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న భోజనాన్ని పరిశీలించారు. ఆ రోజు మెనూ ప్రకారం చికెన్ బగారా రైస్ ఇవ్వాల్సి ఉండగా అందుబాటులో లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులకు అందించిన భోజనాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, నాణ్యత చాలా దారుణంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,"మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?" అని ప్రశ్నించారు.మిల్మేకర్ కూర సరిగా ఉడకకపోవడం, రుచి లేకపోవడం వంటి లోపాలపై మండిపడిన కలెక్టర్, విద్యార్థులకు పోషకాహారం అందించడం బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు చేతులు కడుక్కునే ప్రదేశంలో ట్యాప్‌లు లేక నీరు వృథా అవుతున్న పరిస్థితిని గమనించి వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు.తర్వాత మందలపల్లి క్రాస్ రోడ్ వద్ద ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్, అక్కడ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. స్టోర్ రూమ్, వంటశాల పరిశీలించి భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, అభివృద్ధి దృష్ట్యా నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగదీష్, ఉపాధ్యాయులు, వార్డెన్లు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రాణాలను కాపాడే సేవలో ముందున్న 108 ఈ ఎం టి లు

## నేషనల్ ఈ ఎం టి డే సందర్భంగా సేవలకు కృతజ్ఞతలు

**ఖమ్మం, ఏప్రిల్ 1, గాండీవం.**



ఖమ్మం జిల్లాలో 108 అంబులెన్స్ సర్వీస్‌లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌లుగా (జుమీలు) సేవలందిస్తున్న సిబ్బందికి నేషనల్ ఈ ఎం టి డే సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. 2005 ఆగస్టు 15న ప్రారంభమైన ఈ సేవలు అప్పటి నుంచి ఇప్పటివరకు వేలాది మంది రోగులు, ప్రమాద బాధితులకు అత్యవసర వైద్య సేవలు అందిస్తూ కీలక పాత్ర పోషిస్తున్నాయి.కోవిడ్ మహమ్మారి సమయంలో ఖమ్మం జిల్లా ఈ ఎం టి లు దశలవారీగా హైదరాబాద్‌కు వెళ్లి కరోనా విధుల్లో పాల్గొని విశేష సేవలు అందించారు. మండల స్థాయిలో 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ ప్రజలకు నిరంతర సేవలు అందించారు.గత ఏడాది కాలంలో మొత్తం 26,707 మందికి సేవలు అందించినట్లు అధికారులు తెలిపారు. అందులో:రోడ్డు ప్రమాదాలు -- 4,146 కేసులు గర్భిణీలు -- 3,227సాధారణ వైద్య కేసులు -- 8,695గుండె సంబంధిత కేసులు -- 1,828విషప్రయోగ కేసులు -- 1,353పాము, తేలు కాట్లు -- 725 కేసులు సమాచారం అందుకున్న వెంటనే క్షణాల్లో ఘటనాస్థలానికి చేరుకుని, బాధితులకు ప్రథమ చికిత్స అందించడం, ఉచితంగా ఆసుపత్రికి తరలించడం, బాధ్యతాయుతంగా చేర్పించడం వంటి సేవలు ఈ ఎం టి లు నిర్వర్తిస్తున్నారు. అంబులెన్స్‌లో మందుల నిర్వహణ, పరిశుభ్రత, డ్రైవర్లతో సమన్వయం వంటి అంశాల్లోనూ కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్నారు. అనేక సందర్భాల్లో గర్భిణీలు అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవించిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి.ఈ సేవలకు ఖమ్మం జిల్లా 108 మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్ మరియు ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్ ప్రోత్సాహం కీలకమని సిబ్బంది తెలిపారు. "గోల్డెన్ అవర్" సూత్రాన్ని పాటిస్తూ ప్రాణాలను కాపాడడంలో ముందుండే 108 ఈ ఎం టి లకు నేషనల్ ఈ ఎం టి డే సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

# సోషల్‌మీడియాపై కేంద్రం కత్తి!..

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే ఇక అంతే!

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 01 గాండీవం :**

పోస్టు చేసే వారికి డైరెక్టుగా కేంద్ర ప్రభుత్వం నోటీసులు.పోస్టును షేర్ చేసిన వారికి కూడా తలనొప్పులు తప్పవు.దేశ భద్రత పేరిట కొత్త ప్రతిపాదనలు.ఐటీ రూల్స్ సవరణకు సిద్ధం కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై మీ సోషల్‌మీడియా ఖాతాలో ఏదైనా వ్యతిరేక పోస్టు పెడుతున్నారా? లేదా మీ మిత్రుడు పంపించిన పోస్టును మరెవరికైనా షేర్ చేస్తున్నారా? అయితే, తస్మాత్ జాగ్రత్త. ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సోషల్‌మీడియా వేదికల మీద ఇకపై ఏదైనా పోస్ట్ చేస్తే, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మినిస్ట్రీ నుంచి మీకు నోటీసులు రావొచ్చు. ఆన్‌లైన్ వేదికలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే యూజర్లను, కంటెంట్ క్రియేటర్లను, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లను కూడా న్యూస్ పబ్లిషర్లుగానే ఇకపై కేంద్రం చూడబోతున్నది.అభ్యంతరకరమైన పోస్టులు పెడితే, డైరెక్టుగా యూజర్లకే నోటీసులు పంపించనున్నది. ఈ మేరకు ఐటీ నిబంధనలు, 2021లో కొన్ని సవరణలు ప్రతిపాదిస్తూ సోమవారం ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. దీనిపై ఏప్రిల్ 14 నాటికి



# ఐకెపి స్టేట్ అవార్డు గ్రహీత మెండోర వాసి కావడం గర్వకారణం.

## మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య

**గాండీవం న్యూస్ ఏప్రిల్0-1**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,స్త్రీనిధి లో రాష్ట్ర ప్రథమ అవార్డు పొందిన కుంట గంగాధర్ మెండోరా వాసి కావడం మెండోర గ్రామస్తులకు గర్వకారణమని కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య అన్నారు. ఇటీవల కుంట గంగాధర్ కు స్త్రీనిది లో రాష్ట్ర స్థాయి ప్రథమ ఏపీఎమ్ గా అవార్డు వచ్చిన సందర్భంగా బుధవారం మెండోరా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ నర్సయ్య మాట్లాడుతూ కమ్మర్ పల్లి మండలం లో కుంట గంగాధర్ మహిళా సంఘాల అభివృద్ధికి విశేష సేవలు అందించారని అన్నారు.తెలంగాణ ఉద్యమం లో తమతో కలిసి చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు.విశిష్ట అతిథి గా పాల్గొన్న ఎంపీడీవో సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఐకెపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గా ఉంటూ కూడా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఏకంగా రాష్ట్ర స్థాయిలో ప్రథమ అవార్డుకు ఎంపిక అవడం మాములు విషయం కాదన్నారు. నేటి యువత గంగాధర్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. గ్రామ సర్పంచ్ కుంట లక్ష్మీ రమేష్ మాట్లాడుతూ తమ గ్రామవాసి రాష్ట్రస్థాయి 33 జిల్లాల్లోని 545 మండలాల్లో ఉన్న అందరు ఐకెపి ఏపీఎమ్ లను వెనక్కి నెట్టి వరసగా 2వ సారి ప్రథమ అవార్డు గ్రహీత గా నిల్వడం, మూడు సార్లు వ్యక్తిగత అవార్డు, 2 సార్లు సమాఖ్య అవార్డులు మొత్తంగా ఐదుసార్లు అవార్డు పొందడం మామూలు విషయం కాదన్నారు. జిల్లాలో స్త్రీ నిధి మరియు ఇతర అంశాల్లో కలిపి 11 సార్లు అవార్డులు పొందడం మెండోరా గ్రామానికి గర్వకారణమని ఈ క్రమంలోని గ్రామపంచాయతీ పాలకవర్గంలో చర్చించి ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. బిజెపి మండల అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ గుంట గంగాధర్ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని పార్టీలకతీతంగా మహిళాభివృద్ధికి కృషి చేశారని అతని సహనమే ఈ విజయానికి మూల



కారణమని అన్నారు.సన్మాన గ్రహీత కుంట గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను మహిళలకు సకాలంలో అందించాలన్న లక్ష్యంతో కృషి చేయడం జరిగిందని రోజువారి లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడంతో వార్షిక లక్ష్యాలను సులభంగా పూర్తి చేసి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం జరిగిందన్నారు. ఉద్యోగ సంఘాల నాయకుడుగా హక్కుల కోసం ప్రభుత్వాన్ని అడిగే క్రమంలో తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చాలన్న ప్రాథమిక సూత్రాన్ని బలంగా నమ్మడం జరిగిందని అందులో భాగంగానే వివిధ నిర్వహణను సకాలంలో పూర్తి చేయడంతోనే ఇన్నిసార్లు రాష్ట్రస్థాయి అవార్డు, జిల్లా స్థాయి అవార్డులు పొందడం జరిగిందని అన్నారు. తన స్వగ్రామంలో తన ప్రతిభను గుర్తించి సన్మానించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుచ్చన్న,భీమ్ గల్ ఐకెపి ఎపిఎం ప్రమీల,కమ్మర్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంకెట రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె శేఖర్, బిజెపి భీంగల్ మండల అధ్యక్షులు ఆరే రవీందర్, మెండోరా మాజీ సర్పంచ్ రాజేందర్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు గంగాధర్,దేవనపల్లి సర్పంచ్ శేఖర్, ఉప సర్పంచ్ సాయిలు మాజీ సర్పంచ్ బొడ్డు గంగాధర్,మెండోరా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, ఐకెపి సీనియర్ సిసిలు కుంట శ్రీనివాస్,పురాస్తు నరేష్ ఏడేల్లి రవి,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భూమాయి,వినోద,గ్రామ వార్డు సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అవినీతికి పాల్పడితే సహించేది లేదు

## జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

**జమ్మికుంట, ఏప్రిల్ 01, గాండీవం :**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అర్పిలు అవినీతికి పాల్పడితే సహించేది లేదని మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ అయాజ్ లు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో అర్పిలతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డోర్ డోర్ చెత్త సేకరణ, మున్సిపల్ అభివృద్ధిలో అర్పిల పాత్ర చాలా కీలకమైనదన్నారు. అర్పిలు సంఘాలకు బ్యాంక్ నుండి లోన్ ఇప్పించడం బాధ్యత అని వారు అన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. సంఘ సభ్యులు లోన్ ఇచ్చే ముందు డబ్బులు అడుగుతున్నారని. మా దృష్టికి కానీ, ఏసీబీ అధికారులకు గానీ సమాచారం నేరుగా ఇవ్వవచ్చు అని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మెప్మా ఇంచార్జి టి.ఏం.సి మల్లీశ్వరి, సి.ఎల్.అర్పిలు, అర్పిలు, సమాఖ్య ఓబీలు పాల్గొన్నారు.



# సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విపని కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్ 01 గాండీవం :**

కళాశాల ప్రిన్సిపల్ అరుణ బాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినిలను భవిష్యత్తు వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని గత 14 సంవత్సరాలుగా కళాశాల నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 72స్టాళ్లనును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు అనేక రకాల ఆహార పదార్థాలను స్వయంగా తయారు చేసి విక్రయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు...



# పాతబస్తీలో హైడ్రా భారీ ఆపరేషన్: రూ. 100 కోట్ల క్రీడామైదానం రక్షణ

## - శాస్త్రిపురం కాలనీలో అక్రమ కట్టడాల తొలగింపు

## - నిర్మాణ దశలో ఉన్న భవనాల కూల్చివేత

**హైదరాబాద్ (గాండీవం):**

పాతబస్తీ మైలార్‌దేవుపల్లిలో హైడ్రా బుధవారం భారీ ఆపరేషన్ నిర్వహించింది. హెచ్‌ఎండీఏ అనుమతి పొందిన లేఅవుట్‌లో స్పష్టంగా క్రీడామైదానం (ప్లే గ్రౌండ్) అని పేర్కొన్నా.. ఆక్రమణలకు తెగబడిన కబ్జాదారులకు కూల్చివేతలతో బుద్ధి చెప్పింది. ఈ చర్యలతో సుమారు రూ. 100 కోట్ల విలువైన 6,500 గజాల క్రీడామైదానాన్ని కాపాడింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం మైలార్‌దేవుపల్లి పరిధిలోని శాస్త్రిపురం కాలనీలో 188 ఎకరాల మేర హుడా అనుమతి పొందిన లేఅవుట్ ఉంది. 1,800కు పైగా ప్లాట్లు ఉన్న ఈ లేఅవుట్‌లో 6,500 గజాల స్థలాన్ని క్రీడామైదానం కోసం కేటాయించారు. అయితే, ఆ స్థలం ప్లే గ్రౌండ్‌కు కేటాయించినదని తెలిసి కూడా, గత మూడేళ్లుగా స్థానికంగా ఉన్న కొందరు కబ్జాదారులు నోటరీ మీద ప్లాట్లుగా విక్రయిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు కూడా చేపట్టారు. దీనిపై జీహెచ్‌ఎంసీ గతంలో నోటీసులు ఇవ్వడంతో పాటు, 2024లో కూల్చివేస్తామని 'స్పీకింగ్ ఆర్డర్లు' కూడా జారీ చేసింది. అయినా లెక్కచేయకుండా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. దీనిపై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో, అధికారులు జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లేఅవుట్ ప్రకారం అది క్రీడాస్థలమేనని నిర్ధారించుకున్న తర్వాత, నిర్మాణాలు ఆపాలని హెచ్చరించారు. బుధవారం ఉదయం రంగంలోకి దిగిన హైడ్రా.. జీ౦3 అంతస్తులతో నిర్మాణ దశలో ఉన్న ఐదు భవనాలతో పాటు, మరో రెండు సింగిల్ రూమ్ నిర్మాణాలను పూర్తిగా తొలగించింది. ఇప్పటికే నివాసాలు ఉంటున్న మరో రెండు భవనాలను



మాత్రం కూల్చివేత నుంచి మినహాయించింది. క్రీడామైదానం తిరిగి అందుబాటులోకి రావడంతో శాస్త్రిపురం కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఫిర్యాదు చేసిన వెంటనే హైడ్రా చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆక్రమణలను అడ్డుకున్నందుకు గతంలో కబ్జాదారులు తమను భయభ్రాంతులకు గురిచేశారని, హైడ్రా రాకతో తమ ఏళ్ల నాటి పోరాటం ఫలించి క్రీడాస్థలం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. కబ్జాదారులు సామాన్యులు కారని స్థానికులు ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# అనుమానాస్పందన వ్యక్తి మృతదేహం::

**తెలంగాణ ఏప్రిల్ 1 గాండీవం**

సంగారెడ్డి పట్టణ శివారు లోని మహబూబ్ సాగర్ చెరువు లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం వ!! 40-45 సం!!రాలు కలిగి ఉండి చెరువు నిటిలో తేలి ఉన్నది, సమాచారం అందుకున్న సంగారెడ్డి పోలిసువారు చెరువు వద్దకు వెళ్లి మున్సిపాలిటీ సిబ్బందితో, అట్టి గుర్తు తెలియని మగ వ్యక్తి శవాన్ని



చెరువులో నుండి బయటకు తీయించినారు. అట్టి మగ వ్యక్తి శవం పూర్తిగా ఉబ్బిపోయి, కళ్ళు ముఖం ఉబ్బి గుర్తు పట్టలేని స్థితిలో ఉన్నది. శవం యొక్క శరీరం పై ఉన్న చర్మం ఊడిపోతూ ఉన్నది, అట్టి గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు అందజ 40 నుండి 45 సంవత్సరాలు కలిగి ఉంటాడు, తన యొక్క ఒంటిపై కేవలం షార్ట్ (లాగు) ధరించి ఉన్నాడు. అట్టి షార్ట్ (లాగు) ని తనికి చేయగా, ఎలాంటి ఆధారాలు లభించలేవు. అట్టి గుర్తు తెలియని వ్యక్తి (శవం) చావుకు కారణం తెలియడం లేదని పట్టణ ఇన్స్పెక్టర్ పి రామునాయుడు తెలిపారు సమాచారం తెలిసిన యెడల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ 8712656718 కు సమాచారం తెలియపరచవలసినదిగా తెలిపారు

# మత్తు పదార్థాలు స్వాధీనం

## విశ్వసనీయ సమాచారం మేరకు అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెంట్ కే.శ్రీనివాసరావు పర్యవేక్షణలో

**మునిపల్లి రిపోర్టర్( ఏప్రిల్ 01) గాండీవం తెలుగు దినపత్రిక**

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ జి శ్రీనివాస్ రెడ్డి నేడు విడుదల చేసే పత్రిక ప్రకటనలో కింది వివరాలను వెల్లడించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం, ఐపిఎస్ ఆదేశానుసారం మరియు మెదక్ జిల్లా డిప్యూటీ కమిషనర్ జె.హరికిషన్ మార్గదర్శకత్వంలో మెదక్ డివిజన్ అండ్ బృందం బుధవారం రోజు ఉదయం 7:30 గంటలకు ఒక కీలకమైన ఆపరేషన్ నిర్వహించింది. గోవా నుండి హైదరాబాద్ కు ప్రయత్నిస్తున్న ఆత్మరామ్ ట్రావెల్స్ బస్సులో ఒక వ్యక్తి అక్రమంగా మత్తు పదార్థాలను వాణా చేస్తున్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపర్డెంట్ కే.శ్రీనివాసరావు పర్యవేక్షణలో సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద నిఘా ఉంచి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు కొకైన్ 8.5 గ్రాములు, చరాస్ 8.5 గ్రాములు, ఎం డి ఎం ఏ ఎక్టసీ 0.4 గ్రాములు మరియు మొబైల్ ఫోన్ వన్ ప్లస్ 9 ప్రో 5 జి మొత్తం స్వాధీనం చేసుకున్న కాంట్రా బండి మార్కెట్ విలువ సుమారు 2,01,000. నిందితుడి వివరాలు ఎండి. అబ్దుల్లా, వయసు 30 ఏళ్లు, పెయింటింగ్ వర్క్ చేస్తాడు. నివాసం కటీహార్




జిల్లా, బీహార్ రాష్ట్రం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సీఐ చంద్రశేఖర్, ఎస్సై అనిల్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎండి.అలీం, కానిస్టేబుల్ అమ్మతుల్ కరీం, కానిస్టేబుల్ బి.మల్కయ్య, కానిస్టేబుల్ ప్రహ్లాద్ రెడ్డి.

# వాविలాల గ్రామ భవన నిర్మాణ కార్మికులు సిఐటియు లో చేరిక

## కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

**జమ్మికుంట, ఏప్రిల్ 01, గాండీవం :**

బుధవారం జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు సిఐటియు లో తెలంగాణ బిల్డింగ్ అండ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కదిరె రమేష్, ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ, కార్మికుల హక్కులను బలహీనం చేస్తున్న నాలుగు లేబర్ కోడ్సును తక్షణం రద్దు చేయాలన్నారు. లేబర్ కోడ్స్ అమలు ద్వారా భవన నిర్మాణ కార్మికుల మూడు చట్టాలను రద్దు చేసి సోషల్ సెక్యూరిటీ కోడ్ లో చేర్చడం వల్ల వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికులకు చెందకుండా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు, సిఎస్సి హెల్త్ ఏజెన్సీ లాంటి సంస్థలకు అప్పగించి వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ గుర్తింపు లేకుండా చేశారన్నారు. మన తెలంగాణలోనే సిఎస్సి హెల్త్ ఏజెన్సీ రూ.50 వేల కోట్లు, రెండు ఇన్సూరెన్స్ సంస్థలకు 443 కోట్లు దారి మళ్ళించారని అన్నారు. ఇక దేశం మొత్తం ఇలాంటి సంస్థలకు అప్పగించడం పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు.1996 కేంద్ర చట్టంను పోషమ్మ కూడపెడితే మైసమ్మ మాయం చేసినట్టుగా సోషల్ సెక్యూరిటీ కోడ్ తయారు చేశారు. సెస్ యాక్ట్ ప్రకారం దేశంలో ఎక్కడా ఏలాంటి నిర్మాణం జరిగిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డులో నిధులు 1 శాతం చొప్పున వెల్ఫేర్ బోర్డు జమ అయ్యేది. ఈ కోడ్ల వల్ల పెద్ద పెద్ద కన్స్ట్రక్షన్ కంపెనీలకు, బిల్డర్లకు, కార్పొరేట్ సంస్థలకు సెస్ నిధులు కట్టవలసిన అవసరం లేదని. లేబర్ కోడ్ల స్పష్టంగా తెలియజేయడం జరిగిందని అన్నారు. దీనివలన వెల్ఫేర్ బోర్డు పూర్తిగా నిర్వీర్యమై భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వివిధ సంక్షేమ పథకాలు రాకుండా పోతాయని చెప్పారు. అందుకని ఈ వెల్ఫేర్ బోర్డు సాధన కోసం భవన నిర్మాణ కార్మికులందరూ ఐక్యం చేయడానికి గ్రామ గ్రామాన ఐక్యం చేస్తూ లేబర్ కోడ్స్ రద్దు కోసం క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తున్నామని. లేబర్ కోడ్ ల రద్దు అయ్యే వరకు అన్ని గ్రామాల నుండి కేంద్ర కార్మిక సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రతి కార్మికుడికి సామాజిక భద్రత హామీ ఇస్తూ ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా వంటి కనీస అవసరాలు తీర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి రావుల ఎల్లయ్య, జమ్మికుంట నాయకులు ఆనంద్, వావిలాల గ్రామ అధ్యక్షులు రాజయ్య, ఎగిత రమేశ్, బోయిని సమ్మయ్య, కలకోట రాజు, కలకోట సమ్మయ్య, పుల్లూరు దేవయ్య, కలకోట కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల కమిటీ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే క్రిమినల్ కేసులు..

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు..

## పూర్తి పారదర్శకతతో సర్వే..

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

**సంగారెడ్డి/ పటాన్చెరు ఏప్రిల్ 01 గాండీవం :**

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేస్తున్న క్రమంలో.. ఎవరైనా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల పేరుతో ఇల్లు, స్థలాలు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు.బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో అత్యధిక శాతం పేద, మధ్యతరగతి ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలోని వేల మంది పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పేరుతో సొంత స్థలము ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం, స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయిస్తోందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి వీటిని అందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ నేపథ్యంలో ఇటీవల ఇందిరమ్మ కమిటీ సభ్యుల పేరుతో కొందరు వ్యక్తులు పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, పట్టణాలు, డివిజన్లలో తిరుగుతూ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామంటూ వేల రూపాయలు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని గృహ నిర్మాణ శాఖ జిల్లా పీడీ చలపతిరావు ను ఆదేశించారు. ఈ అంశంపైన వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అక్రమార్కులకు అధికారులు సహకరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్పూర్, పటాన్చెరు సర్కిళ్ల పరిధిలో సర్వే జరుగుతుందని.. అతి త్వరలో అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో డిఈ సుజాత, ఏఈ లు పాల్గొన్నారు.



# ఘనంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు.

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నేతలు

**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 1 గాండీవం:**

ఎమ్మార్పీఎస్, ప్రజాప్రతినిధుల, ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహిసిల్ చౌరస్తా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బయోవృద్ధుల, సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మంత్రి లక్ష్మణ్ కుమార్ చిన్ననాటి నుండి రాజకీయాల వైపు ఆసక్తి చూపాడని సామాన్య కార్యకర్త నుండి ఎన్ ఎస్ యు ఐ ఎన్ ఎస్ యు ఐ కార్యకర్త అధ్యక్షునిగా పదవులు నిర్వహించి ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ గా పదవులు నిర్వహించి మరి ఈరోజు ఎమ్మెల్యేగా గెలిచి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రిగా ఉండడం గర్వకారమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా అధ్యక్షుడు తుమ్మల గంగారం మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదిగ, అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ, కౌన్సిలర్ దూమల రాజకుమార్ మాదిగ, మాజీ కౌన్సిలర్ బాలే శంకర్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్ మాదిగ, సీనియర్ నాయకులు దూమల గంగారం మాదిగ, నక్క సతీష్, సంగేపు ముత్తు మాదిగ, చిర్ర లక్ష్మణ్ మాదిగ, బీ.సీ, సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు గాజుల నాగరాజు, మరంపల్లి శంకర్,మాదిగ, దుమాల రమేష్ మాదిగ, బదనపల్లి రాజేష్ మాదిగ, కండ్ల పెల్లి ఉప సర్పంచ్ చాంద శేఖర్ రావు, ముఖిని పెల్లి తిరుపతి, మీసాల సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా శోభయాత్ర

**సదాశివపేట టౌన్ రిపోర్టర్ గాండీవం 01-04-26 బుధవారం**

హనుమాన్ జన్మదినోత్సవ సందర్భంగా గురువారం సాయంత్రం హనుమాన్ మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే శోభయాత్ర శాంతియుతంగా జరపాలని ఆలయ కమిటీ సభ్యులకు డిఎస్పి సత్తయ్య గౌడ్ సూచించారు. శోభయాత్ర జరిగే వీధులను డి.ఎస్.పి, సీఐ వెంకటేశం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వీరాంజనేయ ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు డిఎస్పి సత్తయ్య గౌడ్ ను సీఐ వెంకటేశను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కొత్తగొల్ల సోమశేఖర్, చిన్న పటేల్, పవన్ గౌడ్, ఆశి రెడ్డి, భట్కరి ప్రభు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మరుల మనోభావాలను దెబ్బతీసేలా పాటలో ఉన్న మాటల్ని తొలగించాలి

**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 1 గాండీవం:**

జానపద గాయకుడు రచయిత మల్లిక తేజ చిత్రీకరించిన పాటలు కుమ్మర మహిళలను కించపరిచేలా ఉన్న పదాలను తొలగించి కుమ్మర సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని శాలివాహన కుమ్మరి కుల సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ పత్రిక ముఖంగా డిమాండ్ చేశారు. జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ జిల్లాకు చెందిన గాయకుడు రచయిత మల్లిక్ తేజ గుణ గుణ నడిచే టైటిల్ తో కూడిన పాటను చిత్రీకరించి యూట్యూబ్ ఛానల్ లో జానపద గేయాన్ని అప్లోడ్ చేశాడని, సదరు పాటలో కుమ్మరి కులానికి చెందిన మహిళలు యువతులను కించపరిచేలా పదాలు ఉన్నాయని ఇప్పటికే ఈ పాట పలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్నాయని ఈ పాట వల్ల కుమ్మరుల మనోభావాలు దెబ్బతిన్నయని, సమాజంలో మహిళలు వివక్షను ఎదుర్కొనే విధంగా పాటలో పొందుపరిచిన పాదాలను గాయకుడు వెంటనే తొలగించాలని సామాజిక మాధ్యమాల్లో అప్లోడ్ చేసిన వీడియోలను తొలగించి కుమ్మరి సామాజిక వర్గానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. సంబంధిత పదాలను తొలగిస్తా......ఏ వర్గాన్ని ఏ కులాన్ని కించపరచడం తన అభిమానం కాదని కుమ్మరి కులానికి చెందిన పదాలను పాటలోంచి తొలగించిన తర్వాతనే పాటను విడుదల చేస్తానని ఈ సందర్భంగా గాయకుడు రచయిత మల్లిక్ తేజ ఇదే సమావేశంలో పేర్కొన్నారు. శాలివాహన కుమ్మరి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ ,జిల్లా రాజకీయ విభాగం అధ్యక్షుడు కేశెటి రమేష్ ,కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి-శ్రీనివాస్, మొండయ్య,గంగారెడ్డి , గంగాధర సత్యం ఏనుగంటి జనార్ధన్, కోరేపు రాజ్ కుమార్ పాల్గొన్నారు



# వయోవృద్ధులకు సంక్షేమ పథకాలు

**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 1 గాండీవం:**

జగిత్యాల జిల్లాలో వృద్ధుల సంక్షేమ పథకాల అమలును తనిఖీ చేసిన రాష్ట్ర సంచాలకులు శైలజ జగిత్యాల, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ సంచాలకులు (డైరెక్టర్) శైలజ బుధవారం జగిత్యాల జిల్లాలో పర్యటించారు. జిల్లాలో అమలవుతున్న వయోవృద్ధుల సంక్షేమ పథకాలు, ఆశ్రమాల నిర్వహణను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి 'వయోవృద్ధుల పోషణ - పర్యవేక్షణ బిల్లు 2026' కు సంబంధించిన అభినందన సభలో సంచాలకులు పాల్గొన్నారు. జిల్లాలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్ 'ప్రణామం'ను డైరెక్టర్ సందర్శించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని వృద్ధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జగిత్యాలలోని తారకరామనగర్‌లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని ఆమె క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆశ్రమ ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఇతర పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిధుల మంజూరు హామీ: వృద్ధాశ్రమంలో మరింత మెరుగైన వసతుల కల్పన కోసం అవసరమైన అదనపు నిధులను మంజూరు చేస్తామని ఈ సందర్భంగా శైలజ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజ్‌కుమార్, పంచాయతీరాజ్ ఈఈ సీనియర్ సహాయకులు చంద్రమోహన్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ కొండయ్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**గాండీవం వికారాబాద్ ప్రతినిధి**

బుధవారం ప్రత్యేక ఇంటెన్సివ్ పునః పరిశీలన (ఎస్ ఆర్ ఐ)లో భాగంగా బూతు స్థాయి ఏజెంట్ల నియామకం, మ్యాపింగ్ ప్రక్రియ, ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు, లాజికల్ ఎర్రర్స్ పై (మసక బారిన ఫోటోలు, ఫోటో వెనుక చెట్లు, వేరేవారి ఫోటోలు ఉండడం పై) జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ... ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేనట్లయితే ఎస్ఐఆర్ పారదర్శకంగా ఉంటుందన్నారు. జిల్లాలో 1133 వార్డులు ఉన్నాయని, రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో బూత్ స్థాయి ఏజెంట్ లను నియమించడం లేదని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ఏప్రిల్ 3 నాటికి బిఎల్ఏ ల జాబితాలను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో బూతు స్థాయి అధికారులను సంప్రదించి బోగస్, డబుల్, మరణించిన ఓటర్ల ను తొలగించే విషయంలో వ స్థానికంగా ఉన్న బిఎల్ఏ ల సహకారం ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. పూర్తిస్థాయిలో బిఎల్ఏ ల జాబితాను సమర్పించినట్లయితే వారికి శిక్షణ ఇచ్చి పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ జాబితాకు సంబంధించి ఏవైనా తప్పులు దొర్లినట్లయితే ఆన్లైన్



ద్వారా దరఖాస్తులు చేసుకునే విధంగా ప్రజలకు సూచించాలని వివిధ పార్టీల ప్రతినిధులకు సూచించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడం తో పాటు లాజికల్ ఎర్రర్స్ (మసకబారిన, వెనుక భాగంలో చెట్లు ఉన్న, ఇతరుల ఫోటోలు రావడం వంటివి) సరి చేసుకునే విధంగా ప్రజల అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్వో మంగీలాల్, ఆర్డీవోలు వాసు చంద్ర, కె.అనిత, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, తహసీల్దారులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు..

### ప్రశాంత వాతావరణంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర నిర్వహించాలి..

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్ 01 గాండీవం :**



ఏప్రిల్-02 హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా ప్రజలకు ముందస్తుగా హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా సంగారెడ్డి పట్టణంలో నిర్వహించే శోభాయాత్ర రోడ్డు మార్గాలను ఎస్పీ తనిఖీ చేశారు. శోభాయాత్రలు ప్రశాంతంగా జరగడానికి జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. జిల్లా నలుమూలల, పలు ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి, నిరంతరం పెట్రోలింగ్ చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. హనుమాన్ జయంతి శోభాయాత్ర నిర్వాహకులకు తెలియజేయునది ఏమనగా ప్రజలు ఇబ్బందిపడే విధంగా పెద్ద శబ్దాలతో కూడిన డీజేలను ఏర్పాటు చేయకూడదని, ఇతర మతస్తుల మనోభావాలను దెబ్బతినే విధంగా వివాదాస్పద పాటలు, నినాదాలు, ప్రసంగాలు ఉండకూడదని, ర్యాలీలో పాల్గొనే ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, సహనంగా ప్రవర్తించాలని అన్నారు. సామాజిక మాద్యమాలలో వచ్చే రూమర్లు, అనవసర పోస్ట్ లను నమ్మరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా రూమర్లను ప్రచారం చేస్తే అట్టి వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు. తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# పకడ్బందీగా జనగణన బ్లాకుల రూపకల్పన మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**టేక్మాల్, ఏప్రిల్ 01: గాండీవం**

జనగణన మొదటి విడతలో భాగంగా చేపట్టే ఇండ్ల గణన ప్రక్రియకు సంబంధించి బ్లాకుల రూపకల్పనను అత్యంత పటిష్టంగా, పకడ్బందీగా చేపట్టాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె టేక్మాల్ మండల కేంద్రంలో ఇండ్ల గణన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మే 11 నుండి జూన్ 09 వరకు నిర్వహించనున్న ఇండ్ల గణన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదని స్పష్టం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ముఖ్యమైన ఆదేశాలు యూనిట్ విభజన ప్రతి రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్‌గా పరిగణించాలి. బ్లాక్ పరిమితి ఒక్కో బ్లాక్‌లో గరిష్టంగా 300 ఇండ్లు లేదా 800 మంది జనాభా ఉండేలా జాగ్రత్త వహించాలి. డిజిటలైజేషన్: ఈ గణన బ్లాకులను సీఎంఎంఎస్ పోర్టల్ ద్వారానే రూపొందించాలని, సాంకేతిక అంశాల్లో ఎటువంటి తప్పిదాలు జరగకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోర్టల్ నిర్వహణపై తగు సూచనలు ఇస్తూ, తహసిల్దార్లు వ్యక్తిగత శ్రద్ధ వహించి ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, ఎంపీడీవోలు మరియు ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కు సంసిద్ధం కావాలి.

**జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 1 గాండీవం:**

రానున్న ధాన్యం కొనుగోళ్లకు సహకార సంఘాలు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ఆదేశించారు. జిల్లాలో రబీ ధాన్యం కొనుగోళ్లు పై సహకార శాఖ ఆధ్వర్యం లో బుధవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే నమోదు చేయాలని సూచించారు. రైతులకు 48 గంటల లోపే ధాన్యం కొనుగోలు డబ్బులు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సహకార ఆధ్వర్యం లో 300 పైచిలుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. సదస్సు లో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ మాట్లాడుతూ జిల్లా రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా ధాన్యం సేకరణ కు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో సంఘాల పాత్ర కీలకం అని అన్నారు. పౌర సరఫరాల శాఖ కేటాయించిన మిల్లు లకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని సూచించారు. కార్యక్రమం లో జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జితేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా చూడాలని సూచించారు. కార్యక్రమం లో సహకార శాఖ అధికారులు, సంఘాల కార్యదర్శులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# కల్తీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారీ గుట్టురట్టు

**తెలంగాణ ఏప్రిల్ 1 గాండీవం**



హైదరాబాద్‌లోని కాటేదాన్‌లో అధికారులు ఒక కల్తీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ ఫ్యాక్టరీని గుర్తించారు. ఇక్కడ హానికరమైన రసాయనాలను ఉపయోగించి పేస్ట్ తయారు చేస్తున్నట్లు కనుగొన్నారు. 4,000 కిలోలకు పైగా కల్తీ పేస్ట్, 6,000 కిలోల ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. హసన్ అలీ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ అపరిశుభ్రమైన ఉత్పత్తి కేంద్రంపై నివేదికల నేపథ్యంలో, దుకాణాల్లో లభించే పేస్ట్ నాణ్యతపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ సంబంధం కోసం అమానుషం...

### భార్య, ఇద్దరు కుమారులను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన భర్త

**తెలంగాణ ఏప్రిల్ 1 గాండీవం**



హైదరాబాద్ నగరంలోని మూసాపేట పరిసర ప్రాంతంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని భావించి కట్టుకున్న భార్యతో పాటు ఇద్దరు చిన్న కుమారులను హత్య చేసి, అనంతరం ఆ ఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించిన దారుణ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండాకు చెందిన బోడ స్రవంతి--ప్రవీణ్ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. బోడ ప్రవీణ్, అదే తండాకు చెందిన బానోతు బద్రి--బిఖ్యా దంపతుల రెండో కుమార్తె స్రవంతిని ప్రేమ వివాహం చేసుకున్నారు. దాదాపు 14 సంవత్సరాల పాటు వారి దాంపత్య జీవితం సజావుగా సాగినప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా ప్రవీణ్ మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని భార్యను చిత్రహింసలకు గురి చేస్తున్నట్లు సమాచారం. ఇదే క్రమంలో ఆ మహిళను రెండో వివాహం చేసుకున్న ప్రవీణ్, భార్యతో తరచూ గొడవలు పడుతూ దూరంగా ఉండేవాడు. కుటుంబ పెద్దలు పలుమార్లు పంచాయతీ నిర్వహించినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. రెండు రోజుల క్రితం నర్సంపేట ప్రాంతంలో మరోసారి పంచాయతీ జరగగా, ఇకముందు ఎలాంటి సంఘటనలు జరిగినా పూర్తి బాధ్యత తనదేనని ఒప్పుకొని, బాండ్ పేపర్ రాసి భార్యను తనతో తీసుకెళ్లాడు. అయితే ఇదంతా ముందే పథకం ప్రకారమే జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం హైదరాబాద్‌కు వెళ్లిన అనంతరం, మంగళవారం రాత్రి భార్యను చిత్రహింసలకు గురిచేసి, బిర్యానీలో విషం కలిపి ఇద్దరు కుమారులతో పాటు భార్యను హత్య చేసినట్లు ప్రాథమిక సమాచారం. అనంతరం వారిని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# హనుమాన్ మందిరంలో అన్నప్రసాద కార్యక్రమం

### భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి

**సదాశివపేట టౌన్ రిపోర్టర్ గాండీవం 01- 04-26 బుధవారం**



సదాశివపేటలో హనుమాన్ నగర్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో భట్కరి ప్రభు ఆధ్వర్యంలో మందిరంలో పూజలు, స్వామివారికి అభిషేకాలు, డోలారోహణం, పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ భట్కరి ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం హనుమాన్ శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆశీస్సులు పొందాలని భట్కరి ప్రభు మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ప్రజలకు నిత్యం అందుబాటులో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (గాండీవం) :**

బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ బుధవారం తన నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళా నాయకురాలు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిశారు. పలు కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలతో పాటు, స్థానిక సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు. వచ్చిన ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా మాట్లాడిన ఎమ్మెల్యే.. వారి వినతులపై సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యమని, నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



